http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 18 జూన్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-


Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



# వెలుగులోకి సంచలన విషయాలు

**వెయ్యి మంది ఫోన్లు ట్యాపింగ్**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్

అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్

ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌కు చేరవేసినట్లు సమాచారం.

సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం.

మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్

రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది.

## ఇది హేయమైన చర్య.. కేటీఆర్ సిగ్గుతో తలదించుకో



- ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారు.
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారు.
- కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారు.



## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు

- బీజేపీపై కర్ణాటక సీఎం ఫైర్
- మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..?
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారు

## ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేసే ప్రజా ప్రతినిధులు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారు.
- విద్యుత్‌కి అంతరాయం లేకుండా అందజేస్తున్నాం



జయశంకర్ భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రాన్ని ఒక పక్క అభివృద్ధి చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం తమ ప్రభుత్వంపై గగ్గోలు పెడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు డబుల్ బెడ్ రూం ఇళ్లు, వడ్డీ లేని రుణాలు, ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు కల్పించలేక పోయిందని ప్రశ్నించారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోరికొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామంలో విద్యుత్ ఉప కేంద్రాన్ని మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ప్రజల సమస్యలపై నిరంతరం కృషి - మిగతా3లో



## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం

- భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశం
- భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు
- ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్
- దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలి

## బనకచర్ల వ్యవహారం.. నేడు ఎంపీలతో సమావేశం

- నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- లింక్‌ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు

హైదరాబాద్

గోదావరి–బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో తదుపరి అనుసరించాల్సిన కార్యాచరణ కోసం తెలంగాణ ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసింది. బుధవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - మిగతా3లో



## ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

- కాల్పుల విరమణ కాదు.. ట్రంప్ రియల్ ఎండ్ వ్యాఖ్యలు
- "ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి కృషి చేస్తానని నేను చెప్పలేదు.
- దీనికి కచ్చితంగా ఓ నిజమైన ముగింపు ఉండాలి
- ఇరాన్ పూర్తిగా విరమించుకునేలా ఉండాలి"





## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

- ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం
- ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది
- ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు

# త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు



- పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క
- ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం
- ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు

హైదరాబాద్

తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ఉపాధి హామీ పనులు ప్రారంభిస్తున్నట్లు పంచాయతీరాజ్, గ్రామాణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. ఉపాధి హామీ కింద రూ. 1,800కోట్ల పనులు మంజూరు చేశామని, ఈ సారి అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. తన శాఖలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ఇతర పెండింగ్ అంశాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది మండలానికి రెండు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 1440 పంచాయతీ కార్యాలయాలు, మరో 1400 అంగన్వాడీ భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. నెలవారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని పనులు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. ఎంపీడీవోల బదిలీలు, వాహనాల అలవెన్స్‌లకు సంబంధించిన ఫైళ్లకు రెండ్రోజుల్లో క్లియరెన్స్ వస్తుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విధానాన్ని అధ్యయనం చేసేందుకు అధికారుల్ని పంపించనున్నట్లు తెలిపారు. భవనాల నిర్మాణాల కోసం 15 రోజుల్లో టెండర్లు వేసేలా - మిగతా3లో

# ఇరాన్‌లో ఏదో జరగబోతోంది.. సిట్యుయేషన్ రూమ్‌కు ట్రంప్!


**ఇంటర్నెట్‌డెస్క్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హడావుడిగా జీ7 వేదికను వీడి అమెరికాకు తిరుగు ప్రయాణం కావడంతో.. సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టెహ్రాన్ గగనతలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకొన్నామని ఇజ్రాయెల్ ప్రకటించిన వేళ.. ఈ పరిణామాలు చోటుచేసుకొన్నాయి. ఆ నగరాన్ని ప్రజలు ఖాళీ చేసి వెళ్లిపోవాలని ట్రంప్ స్వయంగా హెచ్చరికలు జారీ చేయడం దీనికి ఆజ్యం పోసినట్లైంది. ఇరాన్‌లోని అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ అధిపతి రఫాలే గ్రూసీ వెల్లడించారు. శుక్రవారం చేసిన దాడులు మినహా మిగిలినవి పెద్దగా వీటిపై ప్రభావం చూపలేదని అభిప్రాయపడ్డారు. నతాంజ్‌లోని భూగర్భ అణుశుద్ధి కేంద్రంపై పెద్దగా వీటి ప్రభావం లేదని పేర్కొన్నారు. విద్యుత్తు సరఫరా అంతరాయాలు వంటివి చోటుచేసుకొని అక్కడి మొత్తం 15,000 సెంట్రిఫ్యూజ్‌లు దెబ్బతిని ఉండొచ్చన్నారు. అంతేకానీ ఇవి ధ్వంసమై ఉంటాయని తాము అనుకోవటం లేదని వెల్లడించారు. నతాంజ్, ఫార్డో అణు కేంద్రాలను భూగర్భంలో లోతుగా నిర్మించారు. వీటిని పేల్చేయాలంటే అత్యంత భారీ శ్రేణికి చెందిన జీబీయూ-57 బంకర్ బస్టర్ బాంబులు అవసరం. అవి అమెరికా వద్ద మాత్రమే ఉన్నాయి.

**ఫార్డోను ధ్వంసం చేయడం..**
**అమెరికాకు అత్యంత కీలకం**

ఇరాన్‌లోని ఫార్డో అణుకేంద్రంలో యురేనియంను 60 శాతానికి పైగా శుద్ధి చేయగలరు. ఇది అణుబాంబులు తయారీ చేయడానికి అవసరమైన దానికి చాలా సమీపంలో ఉన్నట్లే లెక్క. 2023లో అంతర్జాతీయ అణుశక్తి సంస్థ ఈ కేంద్రంలో 83.7శాతం శుద్ధి చేసిన యురేనియంను గుర్తించింది. అణుబాంబుకు అవసరమైన 90 శాతానికి ఇది చాలా దగ్గరగా ఉంది. ఫార్డో కేంద్రాన్ని ఓ పర్వతం లోపల సొరంగాల్లో నిర్మించారు. ఇక్కడ 3,000 సెంట్రిఫ్యూజులు ఉన్నట్లు అంచనా. దీనిని సాధారణ బాంబులు ధ్వంసం చేయలేవు. ఇరాన్ నుంచి అణుబాంబు తయారీని దూరం చేయాలంటే దీనిని ధ్వంసం చేయడం అమెరికా, ఇజ్రాయెల్‌కు చాలా ముఖ్యం.

**అణుకేంద్రాలపై దాడి..?**

ట్రంప్ హడావుడిగా సిట్యుయేషన్ రూమ్‌ను సిద్ధం చేయించి..



వాషింగ్టన్‌కు తిరిగి రానుండటంతో.. అమెరికా కూడా ఇరాన్ అణుకేంద్రాలను ధ్వంసం చేయడంలో ఇజ్రాయెల్‌తో చేతులు కలపనుందనే ప్రచారం జోరందుకుంది. ఇందుకోసం దాదాపు 20 అడుగుల పొడవుండే జీబీయూ-57 అనే భారీ బంకర్ బస్టర్ బాంబును వాడాల్సిందే. ఇది సుమారు 13,600 కిలోల బరువు ఉంటుంది. దీనిని కేవలం అమెరికాకు తురుపు ముక్క అయిన బి-2 స్పిరిట్ బాంబర్లు మాత్రమే ప్రయోగించగలవు. కొన్ని నెలల క్రితమే ఈ రకానికి చెందిన దాదాపు 5 యుద్ధ విమానాలను పశ్చిమాసియా సమీపంలోని డియగో గార్సియా బేస్‌కు చేర్చింది. దీనికితోడు రీఫ్యూయలింగ్ ట్యాంకర్లు, ఇతర యుద్ధ విమానాలు, ఆయుధాలను అమెరికా పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఆ దేశ విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ కూడా ఇప్పటికే ఈ దిశగా బయల్దేరింది. ఓ పోర్టు విజిట్‌ను కూడా రద్దు చేసుకొని ఇది పశ్చిమాసియాకు ప్రయాణం కట్టడం గమనార్హం. దీంతోపాటు డెస్ట్రాయర్లు ఇతర సహాయక నౌకలూ వస్తున్నాయి. బ్రిటన్ కూడా తన ఫైటర్‌జెట్లను మోహరిస్తుండటం టెన్షన్ పెంచుతోంది.

అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధం చేస్తుందన్న ప్రచారంపై ప్రముఖ వ్యాఖ్యాత టకర్ కార్ల్‌సన్ ట్రంప్‌ను విమర్శించారు. దీనికి అమెరికా అధ్యక్షుడు తనదైనశైలిలో స్పందిస్తూ "ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు అన్న విషయాన్ని ఎవరైనా ఆ టకర్ కార్ల్‌సన్‌కు వివరించండి" అని వెటకారంగా చెప్పడం గమనార్హం. దీంతోపాటు సోషల్ మీడియా పోస్టులో కూడా ఇరాన్‌కు అణ్వాయుధం అందదు అని ట్రంప్ తేల్చిచెప్పారు. దీంతో ఆ దేశ అణు కేంద్రాలపై అమెరికా దాడి జరపొచ్చనే ప్రచారానికి బలం చేకూరుతోంది.

**కాల్పుల విరమణ కంటే పెద్దదే..!**

మరోవైపు, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గురించి ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ ఖండించారు. "నేను జీ7 సదస్సును ఎందుకు వీడుతున్నానో మేక్రాన్ తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను వాషింగ్టన్ ఎందుకు వెళ్తున్నానో ఆయనకు తెలియదు. కాల్పుల విరమణ ఒప్పందం గురించి కాదు.. అంతకంటే పెద్దదే జరగబోతోంది" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ పెట్టారు.

# ఇరాన్ అణుకార్యక్రమం.. 'నిజమైన ముగింపే' కావాలి

**వాషింగ్టన్:** ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య దాడులు ఉద్ధృతమైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు కాల్పుల విరమణ ఒప్పందం దిశగా ప్రయత్నాలు చేయాలని గతంలో చెప్పిన ఆయన.. తాజాగా పూర్తి భిన్నమైన వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణను తాను కోరుకోవడం లేదన్నారు. అయితే, ఇరాన్ అణు సమస్యకు 'నిజమైన ముగింపు' ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. కెనడాలో జరుగుతున్న జీ-7 శిఖరాగ్ర సమావేశం నుంచి అర్ధాంతరంగా అమెరికాకు పయనమైన ట్రంప్.. ఎయిర్ ఫోర్స్ వన్ ( అమెరికా అధ్యక్షుడి విమానం)లో విలేకరులతో మాట్లాడారు.

ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ఐదో రోజు కొనసాగుతోంది. యుద్ధం తీవ్రతరం కావొచ్చని.. పశ్చిమాసియా నుంచి ఈ ఉద్రిక్తతలు మిగతా ప్రపంచానికి విస్తరించవచ్చనే ఊహాగానాలు జోరందుకున్నాయి. అందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుస ప్రకటలను, చేష్టలను, చర్యలను అన్వయించుకుంటున్నారు. అయితే.. ట్రంప్ మాత్రం ఊహకందని రీతిలో స్పందిస్తున్నారు. జీ7 సదస్సు నుంచి ఎయిర్‌ఫోర్స్ వన్‌లో బయల్దేరే ముందు తాను కాల్పుల విరమణ కోసం ప్రయత్నించడం లేదని.. అంతకు మించి ఉత్తమమైన మార్గం కోసం ప్రయత్నిస్తున్నానని మీడియా ప్రతినిధులతో అన్నారు. కాల్పుల విరమణ కాదు.. నిజమైన



ముగింపు కోసం ప్రయత్నిస్తున్నాం. అది నిజమైన ముగింపుగా ఉండనుంది అని ట్రంప్ పేర్కొన్నట్లు బీబీసీ ఒక కథనం ప్రచురించింది. ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ప్రకటించడంపై ట్రంప్‌కు ప్రశ్న ఎదురైంది. ప్రస్తుతానికి అంతా సవ్యంగానే జరుగుతోంది. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లో అణు ఆయుధాలు కలిగి ఉండడానికి వీల్లేదు అని స్పష్టం చేశారాయన. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతాయన్న ట్రంప్.. రాబోయే రెండు రోజుల్లో మీరే చూస్తారని, అప్పటిదాకా ఎవరూ వెనక్కి తగ్గకపోవచ్చని సీబీఎస్ జర్నలిస్టును ఉద్దేశించి వ్యాఖ్య చేశారు. ట్రంప్ వ్యాఖ్యలను బట్టి అమెరికా నుంచి దౌత్య వేత్తలను ఇరాన్‌తో చర్చలకు పంపించవచ్చని రాయిటర్స్ ఓ కథనం ఇచ్చింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ లేదంటే పశ్చిమాసియా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్‌లలో ఎవరో ఒకరిని పంపొచ్చని ఆ కథనం ఉటంకించింది. ఇరాన్ నుంచి ప్రపంచానికి అణు ముప్పు పొంచి ఉందని చెబుతూ.. ఆపరేషన్ రైజింగ్ లయన్ పేరిట జూన్ 13వ తేదీ నుంచి దాడులు మొదలు పెట్టింది ఇజ్రాయెల్. ప్రతిగా ఇరాన్ సైతం ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు జరుపుతోంది. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలతో ఒకవైపు ఇరుదేశాల్లో ప్రాణ నష్టంతో పాటు మరోవైపు చమురు మార్కెట్ కుదేలు అవుతోంది. ఈ క్రమంలో.. జీ7 సదస్సును కుదించుకుని మరీ హడావిడిగా వాషింగ్టన్ బయల్దేరారు అధ్యక్షుడు ట్రంప్. అయితే కాల్పుల విరమణ కోసం ట్రంప్ ప్రతిపాదన చేశారంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రకటించగా.. కాసేపటికే అందులో వాస్తవం లేదని ట్రంప్ కొట్టిపారేశారు. జరగబోయేది మేక్రాన్‌కు తెలియదని.. అది కాల్పుల విరమణకు మించే ఉంటుందని ట్రంప్ సోషల్ ట్రూత్ వేదికగా ప్రకటించారు. న్యూక్లియర్ ఎలాంటి అణ్వాయుధాలను కలిగి ఉండడానికి వీల్లేదంటున్న ట్రంప్.. టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలంటూ అక్కడి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈలోపు.. ఆయన సిట్యుయేషన్ రూమ్‌లో జాతీయ భద్రతా మండలితో భేటీ అవుతుండడంతో 'ఏదో జరగబోతోందంటూ' చర్చ నడుస్తోంది.

# ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు చిల్లు.. రంగంలోకి 'మెరుపు కవచం'

**ఇంటర్నెట్‌డెస్క్:** ఇజ్రాయెల్- ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. దాడులు, ప్రతిదాడులతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. గతంలో హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌కు ఇరాన్ చిల్లు పెట్టింది. ఆ దేశం ప్రయోగించిన క్షిపణులు ఇజ్రాయెల్‌లోని కీలక ప్రాంతాలను ధ్వంసం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో అధునాతన రక్షణ వ్యవస్థ 'మెరుపు కవచం'ను ఇజ్రాయెల్ రంగంలోకి దించింది. అసలేంటీ మెరుపు కవచం? ఇది ఎలా పని చేస్తుంది? హమాస్, హెజ్‌బొల్లా దాడులను సమర్థంగా అడ్డుకున్న ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థకు ఇరాన్ తూట్లు పొడిచింది. గతంలో ఉగ్రవాదులు ప్రయోగించిన వందలాది రాకెట్లను గాల్లోనే పేల్చేసిన ఈ వ్యవస్థ.. తాజాగా బలహీన పడినట్లు తెలుస్తోంది. టెల్ అవీవ్‌లోని ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ ప్రధాన కార్యాలయాన్ని, ఆ దేశ మిలటరీ ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌ల లక్ష్యంగా ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను 'ఐరన్ డోమ్' అడ్డుకోలేకపోయింది. అందుకే బరాక్ మెగెన్ లేదా ' మెరుపు కవచం' అని పిలిచే సరికొత్త రక్షణ వ్యవస్థకు ఇజ్రాయెల్ పని చెప్పింది. మధ్యధరా సముద్రం తీరంలోని ఇజ్రాయెల్ జలాల్లో మోహరించింది.

**అసలేంటీ మెరుపు కవచం?**

ఇజ్రాయెల్ ముద్దుగా 'బరాక్ మెగెన్' అని పిలుచుకునే ఈ గగనతల రక్షణ వ్యవస్థకు హీబ్రూ భాషలో లైటెనింగ్ షీల్డ్ (మెరుపు కవచం) అని అర్థం. ఇది ఆ దేశ అధునాతన నేవీ రక్షణ వ్యవస్థ. బరాక్ %వీశ% క్షిపణి రక్షణ వ్యవస్థకు సరికొత్త రూపం. డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణుల దాడుల నుంచి తమ యుద్ధ నౌకలకు రక్షణ



కల్పించేందుకు ఇజ్రాయెల్ ఈ వ్యవస్థను రూపొందించింది. అత్యాధునిక సార్-6 యుద్ధ నౌకలకు రక్షణగా ఈ వ్యవస్థను ప్రస్తుతం వినియోగిస్తోంది. ఇజ్రాయెల్ ఏరోస్పేస్ ఇండస్ట్రీస్ (ఐఏఐ) సంస్థ దీనిని అభివృద్ధి చేసింది.

**ఎలా పని చేస్తుంది?**

రాడార్, కమాండ్ సిస్టమ్స్ ఆదేశానుసారం ' బరాక్ మెగెన్' పని చేస్తుంది. శత్రు క్షిపణులను దూరం నుంచే గమనించి మెరుపు వేగంతో దాడి చేస్తుంది. ఒకేసారి వివిధ రకాల క్షిపణులను ప్రయోగించగలిగే స్మార్ట్ వర్టికల్ లాంచర్ సెట్ దీనికి అమరుస్తారు. స్వల్ప శ్రేణి, మధ్య శ్రేణి, సుదూర లక్ష్యాలను కూడా బరాక్ మెగెన్ ఛేదించగలదు. నౌక ఉపరితలం నుంచి ప్రయోగించేందుకు వీలుగా దీనిని అభివృద్ధి చేశారు. అంతేకాకుండా శత్రు క్షిపణులు ఏ కోణంలో వచ్చినా వాటిని ఛేదించే సత్తా 'బరాక్ మెగెన్'కు ఉంది. 360 డిగ్రీల కోణంలో.. ఒకేసారి పలు లక్ష్యాలను ఛేదించవచ్చు. అంతేకాకుండా ఒకే లాంఛర్ నుంచి అన్ని రకాల క్షిపణులను ప్రయోగించే వెసులుబాటు ఉంది.

**2022లో తొలి ప్రయోగం**

ఇజ్రాయెల్ అభివృద్ధి చేసిన ఈ రక్షణ వ్యవస్థను తొలిసారిగా నవంబర్ 2022లో పరీక్షించారు. సార్-6 యుద్ధనౌక నుంచి ఐఎన్ఎస్ మెగెన్‌ను పరీక్షించినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత దీనికి సంబంధించిన వీడియోను కూడా ఇజ్రాయెల్ విడుదల చేసింది. ఐఎన్ఎస్ మెగెన్ లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించినట్లు పేర్కొంది.

**భారత్ సహకారంతో బరాక్-8**

ఇజ్రాయెల్ బరాక్ మెగెన్‌తో పాటు బరాక్-8 అనే మరో క్షిపణి రక్షణ వ్యవస్థను కూడా అభివృద్ధి చేసింది. దీని కోసం భారత్‌తో కలిసి పని చేసింది. భూమిపై నుంచి గాల్లోకి ప్రయోగించేందుకు వీలుగా బరాక్-8 రక్షణ వ్యవస్థను ఇజ్రాయెల్, భారత్‌కు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ఈ రక్షణ వ్యవస్థను ఎయిర్ క్రాఫ్ట్, డ్రోన్లు, యాంటీ షిప్ మిసైల్స్, బాలిస్టిక్ క్షిపణులను అత్యంత కచ్చితత్వంతో అడ్డుకునేలా రూపొందించారు. ఇది 20 కి.మీ ఎత్తులో వస్తున్న 100కి.మీ దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. బరాక్ మెగెన్ లాగానే ఈ రక్షణ వ్యవస్థను కూడా నౌకాదళం కోసం ఇజ్రాయెల్ వినియోగిస్తోంది. యుద్ధ నౌకపై నుంచే కాకుండా నేలపై నుంచీ దీనిని వినియోగించుకోవచ్చు.

## అమర్‌నాథ్ యాత్రకు వెళ్లే మార్గాలు.. 'నో ఫ్లైయింగ్ జోన్'గా..!



**శ్రీనగర్:** మంచు లింగాన్ని దర్శించుకోవడానికి ఏటా వేల మంది యాత్రికులు అమర్‌నాథ్ యాత్రకు వెళ్తారు. ఈ ఏడాది కూడా మరికొద్ది రోజుల్లో ఈ వార్షిక యాత్ర ప్రారంభం కానుంది. అయితే, ఇటీవల పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఈ యాత్రకు భద్రతను కట్టుదిట్టం చేసింది. ఇందులో భాగంగానే.. అమర్‌నాథ్ యాత్ర వెళ్లే అన్ని మార్గాలను 'నో ఫ్లయింగ్ జోన్ 'గా ప్రకటించింది. ఈ మేరకు జమ్మూకశ్మీర్ హోం శాఖ మంగళవారం దీనిపై ఉత్తర్వులు జారీ చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సాధారణంగా అమర్‌నాథ్ యాత్రకు పహల్గాం మార్గంతో పాటు బాల్తాల్ మీదుగా యాత్రికులు వెళ్తుంటారు. ఈ రెండు మార్గాలను 'నో ఫ్లయింగ్ జోన్'గా ప్రకటించారు. ఈ మార్గాల్లో జులై 1 నుంచి ఆగస్టు 10 వరకు మానవ రహిత వైమానిక వాహన వ్యవస్థలు, డ్రోన్లు, బెలూన్లు వంటివి ఎగరవేయడంపై నిషేధం విధించారు. అయితే, అత్యవసర వైద్య తరలింపు, విపత్తు నిర్వహణ, భద్రతా దళాల నిఘా వంటి సందర్భాలలో ఈ ఆంక్షలు వర్తించబోవని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీటికి సంబంధించిన పూర్తి ఎస్‌వోపీని త్వరలోనే జారీ చేస్తామని అధికారులు వెల్లడించారు. జులై 3 నుంచి అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న సందర్భంగా సజావుగా, శాంతియుతంగా సాగడానికి ఈ భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అంతేగాక, యాత్రికులకు అదనపు రవాణా సదుపాయాలను కూడా కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## నా రాజీనామా కోరే నైతిక హక్కు మీకు లేదు..



బీజేపీ తీరుపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 4న చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాటకు బాధ్యత వహిస్తూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ హోంమంత్రి పరమేశ్వర రాజీనామా చేయాలన్న డిమాండ్‌తో ఫ్రీడమ్ పార్కులో బీజేపీ ఆందోళనకు దిగడంపై సిద్ధరామయ్య స్పందించారు. తనను రాజీనామా చేయమని డిమాండ్ చేసే నైతిక హక్కు బీజేపీకి లేదని సిద్ధరామయ్య మండిపడ్డారు. మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మరణించారని, అందుకు బాధ్యత వహిస్తూ అక్కడి సీఎం రాజీనామా చేశారా..? అని ఆయన ప్రశ్నించారు. అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో 241 మంది ప్రాణాలు కోల్పోయారని అందుకు బాధ్యత వహిస్తూ ఎవరు రాజీనామా చేశారని నిలదీశారు. అంతకుముందు నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి కూలి 140 మంది మరణించారని, అందుకు బాధ్యత తీసుకుని ఎవరూ రాజీనామా చేయలేదు ఎందుకని సిద్ధరామయ్య ప్రశ్నించారు. అయినా నన్ను నేను రక్షించుకోవడానికి ఈ ఉదాహరణలు చెప్పడంలేదని, రాష్ట్రంలో ఏది జరిగినా ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేయడం కరెక్టు కాదని అన్నారు.

## ఇరాన్ బ్యాంకింగ్ వ్యవస్థపైనా ఇజ్రాయెల్ దెబ్బ!

ఇంటర్నెట్‌డెస్క్: ఇరాన్ అణు స్థావరాలపై క్షిపణుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ ఆ దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థను కూడా దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే అక్కడి బ్యాంకులపై సైబర్ దాడులకు పాల్పడుతోంది. దీంతో వినియోగదారుల సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఇరాన్‌లో అతిపెద్ద బ్యాంక్ సెఫా బ్యాంక్‌పై ఇజ్రాయెల్ హ్యాకర్లు సైబర్ దాడికి పాల్పడినట్లు అక్కడి మీడియా వెబ్‌సైట్లలో కథనాలు వెలువడుతున్నాయి. ఆ బ్యాంక్ కస్టమర్లు ఏటీఎంల నుంచి నగదు తీసుకునేందుకు వీలుపడటం లేదు. ఇరాన్‌లోని పలు గ్యాస్ స్టేషన్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు సెఫా బ్యాంక్ ద్వారానే జరుగుతుంటాయి. దీనిపై సైబర్ దాడికి పాల్పడితే.. దాని ప్రభావం గ్యాస్ స్టేషన్ల నిర్వహణపైనా పడుతుందని అక్కడి అధికారులు చెబుతున్నారు. అప్రమత్తమైన సాంకేతిక నిపుణులు ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అక్కడి మీడియా పేర్కొంది. మరోవైపు తాజా పరిస్థితులపై ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ అధికార ప్రతినిధి స్పందించారు. బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, సజావుగా సాగుతున్నట్లు చెప్పారు. వినియోగదారులకు సకాలంలో సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

మరోసారి దాడులకు పాల్పడిన ఇజ్రాయెల్

ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేస్తున్న వైమానిక దాడులు ఐదో రోజు కొనసాగుతున్నాయి. అణు స్థావరాలు, కీలక ప్రాంతాలే లక్ష్యంగా టెల్‌అవీవ్ మరోసారి విరుచుకుపడింది. పశ్చిమ ఇరాన్ ప్రాంతంలో ఫైటర్ జెట్లతో బాంబుల మోత మోగించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ మిలటరీ వెల్లడించింది.

## భాషల ఆధారంగా దేశాన్ని విభజించలేం




**పుదుచ్చేరి:** భారత్ ఆకాంక్షలతో కూడుకున్న దేశమని, భాషల ఆధారంగా విభజన జరగడం సరికాదు అని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తెలిపారు. దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలని ఆయన ప్రజల్ని కోరారు. జాతీయ విద్యా విధానం 2020ని కచ్చితంగా అమలు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఆ విధానం విద్యా వ్యవస్థలో గేమ్‌ఛేంజర్‌గా మారుతుందన్నారు. పాండిచ్చేరి వర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. కొందరు భాషలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గత దశాబ్ధంలో అద్భుతమైన ప్రగతి జరిగిందని, దీని వల్ల భారత్ ఆకాంక్షల దేశంగా మారిందని ఆయన అన్నారు. భాషల ఆధారంగా ఎలా విభజిస్తారని ఆయన ప్రశ్నించారు. భాషల అంశంలో ఏ దేశం కూడా భారత్ అంత సంపన్నంగా లేవన్నారు. సంస్కృత భాషకు విశ్వవ్యాప్తంగా ప్రాముఖ్యత ఉందని, తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియా, మరాఠీ, పాలీ, ప్రాకృతి, బెంగాలీ, అస్సామీతో పాటు 11 క్లాసికల్ బాషలు ఉన్నట్లు చెప్పారు. పార్లమెంట్‌లో 22 భాషల్లో చర్చలు చేపట్టేందుకు సభ్యులకు అవకాశం ఉందన్నారు. మన భాషలు సమగ్రతకు నిదర్శనమని, ఐకమత్యం కోసం సనాతనం అదే బోధిస్తుందని ధన్‌ఖర్ తెలిపారు. ఆత్మ పరిశోధన చేసుకోవాలని, దానికి తగినట్లు వృద్ధి కావాలన్నారు. మన లక్ష్యాలను తెలుసుకుని, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, భాషా వివాదం నుంచి బయటపడాలని అన్నారు. ఎన్‌ఈపీ పాలసీని అమలు చేయాలని రాష్ట్రాలను కోరారు. మన అబ్బాయిలు, అమ్మాయిలు ఆ లబ్ధిని పొందాలన్నారు. రాజకీయ నాయకులు ఎన్‌ఈపీ పాలసీకి భంగం కలిగించవద్దు అన్నారు.

# ఇది హేయమైన చర్య.. కేటీఆర్ సిగ్గుతో తలదించుకో



**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షిగా టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. అనంతరం టీపీసీచీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వందలాది మంది నాయకుల ఫోన్లను చట్టానికి వ్యతిరేకంగా ట్యాప్ చేశారని మండిపడ్డారు. రాజకీయ నేతల ఫోన్లు ట్యాపింగ్ చేయడం హేయమైన చర్య అని విమర్శించారు. ఆనాటి సీఎం, కేటీఆర్లు సిగ్గుతో తలవంచుకోవాలని వ్యాఖ్యలు చేశారు. ఏ రాజకీయ నేత, పార్టీ ఉండకూడదని.. తామే శాశ్వతంగా ఉండలనే చెడు ఆలోచనతో ఫోన్ ట్యాపింగ్‌కు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మూమెంట్స్ అన్ని కూడా ట్రాక్ చేశారని మండిపడ్డారు. 2022 నుంచి కాంగ్రెస్ నాయకుల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నారు. 650 మంది కాంగ్రెస్ నాయకుల ఫోన్లు ట్యాపింగ్ జరిగిందని తెలిపారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఓటమికి ఫోన్ ట్యాపింగే కారణమన్నారు. ఎలాంటి అధికార హోదా లేని వ్యక్తికి అధికారాన్ని కట్టుబట్టి తమ ఫోన్‌లను టాప్ చేయించారని ఆరోపించారు. నక్సలైట్ల సానుభూతిపరుల పేరుతో తమ ఫోన్లు టాప్ జరిగాయన్నారు. ఈనాడు కేటీఆర్ తాము నీతివంతులం, నిజాయితీపరుమలని అంటున్నారని.. ఆయన సిగ్గుతో తలవంచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గపు చర్య అని అన్నారు. తమ ఫోన్లను ట్యాప్ చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూశారని ఆరోపించారు. నిజాయితీ గల సిట్ అధికారులు ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నారన్నారు. భవిష్యత్‌లో మరే ప్రభుత్వం కూడా ఇలాంటి దుశ్చర్యకు పాల్పడకుండా ఉండాలంటే ఈ కేసులో నిందితులకు శిక్ష పడాల్సిందే అని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవ్వరినీ ఉపేక్షించవద్దన్నారు. విచారణను సజావుగా జరిపి ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారికి శిక్ష పడేలా చూడాలని ప్రభుత్వానికి వినతి చేశారు. దేశ చరిత్రలో ఇంత మంది ఫోన్లు ట్యాప్ చేయడం ఇదే ప్రథమమన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు ఈ కేసును తీవ్రంగా పరిగణించి నిందితులను శిక్షించాలని కోరారు. ఆనాటి నేతలు వారి అవసరాల కోసం రాజకీయ నాయకులు, జడ్జిలు, విలేకర్లలతో పాటు వారి హయాంలో పని చేసిన అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వారి అవసరాలకు అనుగుణంగా ఫోన్ ట్యాపింగ్‌ను వాడుకుందని ఆరోపించారు. 2023 ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి హార్డ్ డిస్క్‌లను ప్రభాకర్ రావు ధ్వంసం చేయించారన్నారు. ప్రభాకర్ రావు, అప్పటి చీఫ్ సెక్రటరీ కలిసి హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారని టీపీసీసీ చీఫ్ మహేష్

# వెలుగులోకి సంచలన విషయాలు





**హైదరాబాద్ :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో మొత్తం వెయ్యి మంది నేతల ఫోన్టు ట్యాప్ చేసినట్లు ఈ విచారణలో గుర్తించారు. తెలంగాణలో 650 మంది తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు కనుగోన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేతలపై ప్రధానంగా ఫోకస్ చేసి.. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. అక్రమంలో పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లను సైతం ట్యాప్ చేసినట్లు సిట్ విచారణలో వెలుగులోకి వచ్చింది. ఆమె ఎవరెవరితో మాట్లాడుతున్నారు. అందుకు సంబంధించిన ప్రతి అంశం నాటి ఏపీ సీఎం, ఆమె సోదరుడు వైఎస్ జగన్‌కు చేరవేసినట్లు సమాచారం.

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాల్లో బాధితుల నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నారు. అందులోభాగంగా టీపీపీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఈ రోజు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ విచారణ అధికారుల ముందు హాజరయ్యారు. ఈ ట్యాపింగ్ వల్ల తాము ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామో సిట్ అధికారులకు ఆయన వివరించారు.

ముచ్చటగా మూడోసారి అధికారాన్ని అందుకోవాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించింది. ఆ క్రమంలో రాష్ట్రంలోని విపక్ష నేతలతోపాటు స్వపక్షంలోనే వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేతలు.. అలాగే పక్క రాష్ట్రంలో పలువురి నేతల దృష్టి సారించింది. అందులోభాగంగా వారి ఫోన్లను ట్యాప్ చేసింది. అయితే 2018 ఏడాది చివర్లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరింది. బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం అనూహ్యంగా తెర మీదకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. మరోవైపు ఈ వ్యవహారం వెలుగులోకి రాగానే ఈ ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు యూఎస్ వెళ్లిపోయారు. దీంతో ఆ అంశంలో మిగిలిన అధికారుల ప్రమేయాన్ని సిట్ అధికారులు అరెస్ట్ చేసి విచారించారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే తాము ఈ విధంగా వ్యవహరించామని సిట్ అధికారుల ఎదుట వారు స్పష్టం చేశారు.

దీంతో యూఎస్‌లోని ప్రభాకర్ రావును భారత్‌కు రప్పించే ప్రయత్నం చేశారు. దాంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలతో ఆయన హైదరాబాద్ తిరిగి వచ్చి.. సిట్ అధికారుల ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సిట్ అధికారుల విచారణలో తొలుత ఆయన ప్రశ్నలను దాట వేసినట్లు సమాచారం. అనంతరం వరుసగా జరిగిన విచారణలో ఆయన నుంచి సిట్ అధికారులు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త వాస్తవాలు

హైదరాబాద్

తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీం ట్యాప్ చేసింది. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది.

ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు

# నార్త్ రింగరోడ్డుకు మహర్ధశ

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ రెండు భాగాలుగా ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి సుమారు 40 కి.మీ దూరంతో ఈ ప్రాజెక్టుని నిర్మిస్తున్నారు. అయితే ఉత్తర భాగం పనుల టెండర్లపై ప్రస్తుతం ఉత్కంఠ కొనసాగుతోంది. బిడ్లు సమర్పించడానికి జూన్ 18 వరకు మాత్రమే గడువు ఉండగా.. 19న టెండర్లను తెరవాల్సి ఉంటుంది. గతేడాది డిసెంబరు 27న భారత జాతీయ రహదారుల అధికార సంస్థ ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనుల కోసం ఐదు ప్యాకేజీలుగా టెండర్లను ఆహ్వానించింది. కానీ ఆరు నెలలుగా ప్రతి నెలా టెండర్ల గడువును పొడిగిస్తూ వస్తోందిఇక ఉత్తర భాగాన్ని ముందుగా నాలుగు వరుసల రహదారిగా నిర్మించాలనుకున్నా.. ఆరు వరుసల రహదారిగా విస్తరించే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఆరు వరుసల విస్తరణకు కేంద్ర మంత్రివర్గం నుండి ఇంకా ఆమోదం లభించలేదు. ఆరు వరుసల రహదారికి మార్చాల్సి వస్తే.. ఎన్‌హెచ్‌ఏఐ మళ్లీ టెండర్లను పిలవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇప్పటికే ట్రాఫిక్ సర్వేతో పాటు మరోసారి డీపీఆర్‌పై అధ్యయనం చేసింది. రెండు రోజుల్లో బిడ్ల దాఖలు గడువు ముగియనుండటంతో ఎన్‌హెచ్‌ఏఐ గడువును మళ్లీ పొడిగిస్తుందా? లేక కొత్త ప్యాకేజీలతో ఆరు వరుసల రహదారికి టెండర్లను పిలుస్తుందా? అనే సందిగ్ధత కొనసాగుతోంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం పనులను వేగవంతం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇవాళ మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో ఆర్ఆర్ఆర్ పనులపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర భాగంతో పాటు దక్షిణ భాగం పనులను కూడా చేపట్టాలని కేంద్రాన్ని తరచుగా కోరుతోంది. ఒకవేళ కేంద్రం ఆమోదించకపోతే రాష్ట్ర ప్రభుత్వమే ఈ పనులను ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం.హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు ప్రాజెక్టు విషయానికొస్తే.. మె?త్తం పొడవు సుమారు 340 కిలోమీటర్లు. ఉత్తర భాగం సుమారు 161 కిలోమీటర్లు (సంగారెడ్డి – నర్సాపూర్ – తూప్రాన్ – గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ – యాదాద్రి – భువనగిరి – చౌటుప్పల్) వరకు దక్షిణ భాగం పనులు సుమారు 182 కిలోమీటర్లు (చౌటుప్పల్ – శివన్నగూడెం – కందుకూరు – ఆమన్‌గల్ – చేవెళ్ల – శంకర్‌పల్లి – సంగారెడ్డి) వరకు నిర్మించనున్నారు. మొత్తం ప్రాజెక్టుకు సుమారు రూ.17 వేల కోట్ల నుంచి రూ.21 వేల కోట్లు. 2026 నాటికి ఉత్తర భాగం, 2027–2028 నాటికి దక్షిణ భాగం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే హైదరాబాద్ నగరం చుట్టూ కనెక్టివిటీ మెరుగుపడి, ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. అంతేకాకుండా హైదరాబాద్ చుట్టూ స్థిరాస్థి రంగం పుంజుకుంటుంది.

## మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

చేసే ప్రజా ప్రతినిధులు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కరెంట్ ఉండదని బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు మల్లు భట్టి విక్రమార్క. 2023 మార్చిలో 15 వేల మెగావాట్ల డిమాండ్ ఉంటే.. 2025 మార్చిలో 17 వేల మెగా వాట్ల డిమాండ్‌లను సైతం పెంచి విద్యుత్‌కి అంతరాయం లేకుండా అందజేస్తున్నామని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విద్యుత్ శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. రూ. 21 వేల కోట్లు రైతు రుణమాఫీని మూడు నెలల్లో జమ చేశామని తెలిపారు. రైతులకు రూ. 13600 కోట్లు రైతు భరోసా అందించామని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం రైతులకు అందిస్తోందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## బనకచర్ల వ్యవహారం.. నేడు ఎంపీలతో సమావేశం

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు చెప్పారు. కాంగ్రెస్‌తోపాటు భాజపా, భారాస, మజ్లిస్ పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలకు లేఖలు రాయడంతోపాటు స్వయంగా ఫోన్ చేసిన ఆహ్వానించామని తెలిపారు. "ట్రైబ్యునల్, చట్టాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చేపట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర ప్రభుత్వానికి అభ్యంతరాలు తెలిపాం. సీఎం రేవంత్‌రెడ్డి, నేను లేఖలు రాశాం. జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిశాం. ఏపీ ప్రతిపాదిస్తున్న ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రజల నీటి హక్కులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం కేంద్ర జల సంఘం వద్ద ఉన్న గోదావరి–బనకచర్ల ప్రీఫీజిబిలిటీ నివేదికను తిరస్కరించాలని కోరాం. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని తదుపరి కార్యాచరణ తీసుకోవడానికి గురువారం ఎంపీలతో సమావేశమై అందరి అభిప్రాయాలు తీసుకోవాలని నిర్ణయించాం"అని ఉత్తమ్ తెలిపారు.

## త్వరలో రూ.1,800కోట్లతో ఉపాధి హామీ పనులు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, డైరెక్టర్ సృజన పలువురు అధికారులు పాల్గొన్నారు.



## ఎనిమిదేళ్ల నుంచి నరకం

**హైదరాబాద్ :** నగరంలో ట్రాఫిక్ తగ్గించే చర్యల్లో భాగంగా అంబర్‌పేట ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టారు. 8 ఏండ్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు సాగడంతో అంబర్ పేట ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎట్ట కేలకు ఇటీవలే ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా? పక్కా ప్రణాళిక కుండా ఏర్పాటు చేసిన ఫ్లై ఓవర్ నిర్మాణంతో స్థానిక ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు.కనీసం సర్వీసు రోడ్లు వేయకుండానే ఫ్లై ఓవర్‌ను కేంద్ర, రాష్ట్ర మంత్రులు అధికారికంగా ప్రారంభించి చేతులు దులుపేసుకున్నారు. ప్రధానంగా అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక వెళ్లే సర్వీసు రోడ్డు అందుబాటులోకి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అంబర్ పేట ఫ్లై ఓవర్ నిర్మాణానికి మొత్తం రూ.415 కోట్ల ఖర్చు కాగా, అందులో భూ నిర్వాసితుల కోసం జీహెచ్ఎంసీ నిధులు రూ.192 కోట్ల వాటాగా ఉంటే.. దాదాపు రూ.323 కోట్ల నిధులు నేషనల్ హైవే అథారిటీ వెచ్చించింది. 8 ఏండ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న అంబర్ పేట వాసులకు ఇటీవల ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇదిలా ఉంటే అంబర్ పేట చే నంబరు చౌరస్తా నుంచి గోల్నాక చౌరస్తా వరకు ప్రతి నిత్యం వేలాదిగా వాహన దారులు ప్రయాణిస్తుంటారు.ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా ఈ సర్వీసు రోడ్డు కొన్నేండ్లుగా మూసి వేశారు. దీంతో చే నంబరు చౌరస్తా నుంచి జిందా తిలస్మాత్ మీదుగా గోల్నాక చౌరస్తా వరకు దాదాపు కిలో మీటరు చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. దీంతో స్థానికులతో పాటు సర్వీసు రోడ్డు వైపు మీదుగా ఉన్న షాపుల్లో వ్యాపారాలు లేక వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయం

**హైదరాబాద్ :** అసాంఘిక కార్యకలాపాలకు ప్రభుత్వ పాఠశాలలు నిలయాలుగా మారుతున్నాయి. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న జిల్లెలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శిర్లాయిల్స్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, లెనిన్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో గంజాయి రాయుళ్లు స్వైర విహారం చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రగ్స్, గంజాయి సేవించిన మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియడం లేదు. పాఠశాలలో ఉన్న లైట్లు, ఫ్యాన్లు, స్విచ్ బోర్డులు ధ్వంసం చేస్తున్నట్లు ఉపాధ్యాయుల పేర్కొంటున్నారు. ఇలా ఎందుకు చేస్తున్నారని అడిగేందుకు ప్రయత్నం చేస్తున్న తమపై గంజాయి రాయుళ్లు ఎదురుదాడికి పాల్పడుతున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలను ధ్వంసం చేయడం, వాటర్ పైప్ లైన్లు, నల్లాలను సైతం ఎత్తుకుపోయినట్లు టీచర్లు పేర్కొంటున్నారు.జిల్లాలగూడ చల్లా లింగారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు లక్షల వరకు నష్టం జరిగినట్లు మండల విద్యాధికారి కృష్ణయ్య పేర్కొన్నారు. గంజాయి రాయుళ్లు చేస్తున్న అరాచకాలపై మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా టీచర్లకు, విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతుందని వాపోయారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శిర్లాహిల్స్ లో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సైతం సైతం ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతున్నట్లు టీచర్లు పేర్కొంటున్నారు. గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలకు రక్షణ లేకపోతే ఇక సుదూర ప్రాంతాలలో ఉన్న పాఠశాలల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఉపాధ్యాయులు ఫిర్యాదులు చేస్తున్న పోలీసులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గంజాయి రాయుళ్లు ప్రభుత్వ పాఠశాలలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుంటే పోలీసులు చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల విమర్శలు వెలువెత్తుతున్నాయి.ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నిరోధించడానికి కఠిన చర్యలు తీసుకోవాలని పదేపదే చెప్తున్నప్పటికీ ఎక్కడ కూడా సత్ఫలితాలు వచ్చిన సందర్భాలు కనిపిస్తలేవు. ప్రభుత్వ పాఠశాలలే కాకుండ, చెరువుల సమీపంలోనూ గంజాయి రాయుళ్లు తిష్ట వేస్తున్నారని కాలనీవాసుల నుంచి సైతం

## సంపాదకీయం

# విమానయానం గాలిలో దీపం

ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్ర సీజన్‌లో వరసగా చోటు చేసుకొంటున్న హెలికాప్టర్ ప్రమాదాలు ప్రయాణికుల భద్రతపై తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఆదివారం కేదార్‌నాథ్‌నుంచి గౌరీకుండ్‌కు వస్తున్న హెలికాప్టర్ గుప్తకాశి వద్ద కూలిపోవడంతో పైలట్, రెండేళ్ల చిన్నారి సహా హెలికాప్టర్‌లోని మొత్తం ఏడుగురూ చనిపోయారు. చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైన నెలన్నర రోజుల్లోనే ఇది అయిదో హెలికాప్టర్ ప్రమాదం కావడం గమనార్హం. ఇంతకు ముందు కూడా గత మే 8న ఉత్తర కాశీలో గంగోత్రికి యాత్రికులను తీసుకు వెళ్తున్న హెలికాప్టర్ లోయలో పడిపోవడంతో ఆరుగురు ప్రయాణికులు చనిపోగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. మరో మూడు హెలికాప్టర్ ప్రమాదాలు సంభవించినప్పటికీ అదృష్టవశాత్తు ప్రాణనష్టం జరగలేదు. అయితే నెలన్నర వ్యవధిలోనే ఇన్ని హెలికాప్టర్ ప్రమాదాలు ఎందుకు జరిగాయి? దీనికి కారణాలేమిటి? అన్న ప్రశ్నలు ప్రతిఒక్కరిలో తలెత్తుతున్నాయి. ఆదివారం జరిగిన ప్రమాదానికి వాతావరణం హటాత్తుగా ప్రతికూలంగా మారడమే కారణమని తెలుస్తోంది. పైలట్ దట్టమైన పొగమంచు మధ్యలోకి వెళ్లి ఉండవచ్చని, ఎదురుగా ఏముందో కూడా కనిపించని స్థితిలో హెలికాప్టర్ కొండను ఢీకొని కూలిపోయి ఉంటుందని నిపుణులు అంటున్నారు. అయితే ప్రమాదం జరిగిన తీరు గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ ప్రమాదం తెల్లవారు జామున 5.17 గంటల సమయంలో జరిగింది. వాస్తవానికి కేదార్‌నాథ్‌లో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 6 గంటలతర్వాతినుంచి సాయంత్రం వరకు మాత్రమే హెలికాప్టర్ సేవలకు అనుమతి ఉంది. దీనికి భిన్నంగా ఆర్యన్ ఏవియేషన్ లిమిటెడ్‌కు చెందిన హెలికాప్టర్ తెల్లవారుజామునే బయలుదేరడాన్ని గమనిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం ఎంత ఉందో అర్థం అవుతుంది. కేదార్‌నాథ్ ఆలయం హిమాలయ పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ వాతావరణం క్షణాల్లో మారిపోతూ ఉంటుంది. పైగా అంతా నిటారయిన కొండలు, లోయలతో కూడిన దట్టమైన అటవీ ప్రాంతం. అలాంటప్పుడు భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఉత్తరాఖండ్ ప్రభుత్వం హెలికాప్టర్ సేవలకు అనుమతించింది కానీ భద్రత విషయాలను పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించదు. కంట్రోల్ టవర్స్ కానీ, వాతావరణానికి సంబంధించి ముందస్తు సమాచారాన్ని అందించే ఏర్పాట్లు కానీ లేకపోవడంతో హెలికాప్టర్ ఆపరేటర్లు తమ ఇష్టానుసారం హెలికాప్టర్ సర్వీసులు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదాయానికి ప్రాధాన్యత ఇవ్వడంతో ప్రయాణికుల భద్రతను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. హెలికాప్టర్ ప్రమాదం తర్వాత ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి చేసిన ప్రకటన సైతం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. అత్యవసర సమావేశం నిర్వహించాక రెండు రోజులు పాటు కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన ముఖ్యమంత్రి రాష్ట్రంలో హెలికాప్టర్ సేవలకోసం కఠినమైన నిబంధనావళిని (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)ను రూపొందించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. అంతేకాకుండా డిజిసిఎ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కూడా ఏవియేషన్ కంపెనీలను ఆదేశించారు. హెలికాప్టర్ సర్వీసులను క్రమబద్ధీకరించడంతో పాటుగా ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు సిఎం ప్రకటించారు. ఇదంతా బాగానే ఉంది కానీ చార్‌ధామ్ యాత్రకోసం చాలా ఏళ్ల క్రితమే హెలికాప్టర్ సర్వీసులను ప్రారంభించిన రాష్ట్రప్రభుత్వం ఇంతకాలంగా ఈ అంశాలపై ఎందుకు దృష్టిపెట్టలేదనే ప్రశ్న ఎవరికైనా వస్తుంది. 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి కానీ ఇప్పటివరకు భద్రత విషయాన్ని పెద్దగా ఎవరూ పట్టించుకున్నట్లు కనిపించదు. వాస్తవానికి కేదార్‌నాథ్ యాత్ర అత్యంత శ్రమతో కూడుకున్నది. గతంలో దుర్గమమైన పర్వత మార్గలో కాలినడకన, వృద్ధులు, పిల్లలు లాంటి వారయితే గుర్రాల మీద ఆలయానికి చేరుకునే వారు. అయితే హెలికాప్టర్ సర్వీసును ప్రవేశపెట్టిన తర్వాత రోజు రోజుకు దానికి ఆదరణ పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ ఏజన్సీ ఐఆర్‌సిటిసితో పాటుగా పలు ప్రైవేటు ఏవియేషన్ కంపెనీలు హెలికాప్టర్ బుకింగ్‌తో పాటు సర్వీసులను కొనసాగిస్తున్నాయి. యాత్రికులు సైతం ఈ సర్వీసులకే ఎక్కువ మొగ్గు చూపుతుండడంతో ఏవియేషన్ కంపెనీల మధ్య అనారోగ్యకరమైన పోటీ నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితంగా ఏటా ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. ముఖ్యంగా ఈ ఏడాది కేవలం 40 రోజుల్లోనే అయిదు ప్రమాదాలు సంభవించడం ఆందోళన కలిగిస్తోంది. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదంలో దాదాపు 280 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇంకా కళ్ల ముందు మెదులుతున్న నేపథ్యంలో ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదాలు మరింత ఆందోళనకు గురి చేస్తున్నాయి. దట్టమైన మంచు కారణంగా చార్‌ధామ్ యాత్రలో భాగమైన నాలుగు ఆలయాలను ఏడాదిలో ఆరు నెలల పాటు మూసి ఉంచుతారనే విషయం అందరికీ తెలిసిందే. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పర్యాటకం ప్రధాన ఆదాయ వనరు కావడంతో ఈ యాత్ర కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తూ ఉంటుంది. దీంతో భక్తుల సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. అదే ఇప్పుడు సమస్యలకు కారణమవుతోంది. ఆదాయంపై దృష్టిపెట్టిన ప్రభుత్వం అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలపైన కూడా శ్రద్ధ చూపించాల్సి ఉంటుంది. వరస ప్రమాదాల తర్వాతనైనా రాష్ట్రప్రభుత్వం ఈ దిశగా దృష్టి సారించడం మంచి పరిణామమే. హెలికాప్టర్ సేవలపై నిఘాతో పాటుగా వాటి క్రమబద్ధీకరణ, వాతావరణంపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేయడంలాంటి చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలను చాలావరకు నివారించవచ్చు. ఎంతో శ్రమకు ఓర్చి చార్‌ధామ్ యాత్రకు వచ్చే భక్తులు క్షేమంగా, యాత్ర ముగించుకుని స్వస్థలాలకు

# తెలుగు భాషకు 'వేదం' ఎనలేని సేవ


పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్ర వ్మాయమున క్రొత్త యుగానికి సూచిక అయింది.వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయన చూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపిన మార్గములు అనేకాలు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం. సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు, నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి... వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్థ వంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతం లలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయ్యారు. పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్ర ములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించే వారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక



సంస్కృత నాటకాలను తెనుగించారు. 1916లో సూర్యారా యాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్త మాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త మాల్యద వ్యాఖ్య శతాధిక వసంతాలను చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు. ఆముక్తమాల్యద - సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్ర ము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము-నాటకము కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వ్మాయ చరిత్ర - ప్రథమ సంపుటం, చరిత్ర రచన - ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణము వ్యామోహము తదితరాలు అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము - చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణియము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనము, తానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు. 1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వ తంత్ర స్వతంత్ర', 'మహా మహోపాధ్యాయ', 'విద్యా దాన వ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు. 1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది.

# సామాజిక చైతన్యానికి కలం పట్టిన మహాశిల్పి

రష్యా విప్లవ సాహిత్యానికి శిల్పి, కార్మిక వర్గపు మౌనమైన ధ్వనికి శబ్దరూపం ఇచ్చిన గొప్ప రచయిత మాక్సిం గోర్కీ. ఆయన అసలు పేరు అలెక్సీ మక్సిమోవిచ్ పేశ్కోవ్. 1868 మార్చి 28న నీజ్‌నీ నోవ్గొరోడ్ పట్టణంలో జన్మించిన గోర్కీ, 1936 జూన్ 18న మాస్కోలో మరణించాడు. తన రచనల ద్వారా సామాజిక వాస్తవికతకు స్థాపకుడిగా నిలిచిన గోర్కీ, అంతర్జాతీయ స్థాయిలో సాహిత్యానికి, విప్లవాలకు ఒక ధ్రువ తారగా మారాడు. బాల్యం నుంచి ఎదురైన కష్టాలే అయన రచనా శక్తికి మూల పునాది. తల్లిదండ్రులను చిన్న వయసులో కోల్పోయి అనాథుడిగా మిగిలిన గోర్కీ, ఎన్నో కష్టాలు తలపడి, వివిధ పని వర్గాల్లో పనిచేస్తూ జీవితాన్ని అనుభవించాడు. యాచకుడిగా, ముద్రణ కార్మికుడిగా, నౌకల్లో సహాయకుడిగా ఎన్నో జీవన పాత్రలు పోషిస్తూ, సమాజంలోని అట్టడుగు వర్గాల జీవితాన్ని దగ్గరగా గమనించాడు. ఇదే అనుభవ సంపత్తి అతని రచనలకు జీవన వివేకాన్ని అందించింది. 1892లో "మకార్ చుద్రా" కథతో రచనా ప్రస్థానాన్ని ప్రారంభించిన గోర్కీ, అనంతరం అనేక నవలలు, నాటకాలు, కథలు, వ్యాసాలు రచించాడు. వాటిలో ముఖ్యమైనవి ం "అమ్మ" (1906), "నా బాల్యం", "నా విశ్వవిద్యాలయాలు", "ది లోయర్ డెప్త్స్", తదితర రచనలు. "అమ్మ" నవల ప్రపంచ విప్లవ సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన కావ్యం. ఒక కార్మికుడి తల్లి, తన కొడుకు విప్లవ మార్గంలో పయనించడాన్ని చూసి, తానూ ఆ ఉద్యమంలో భాగమవడం అనే ఇతివృత్తం ద్వారా విప్లవ భావజాలాన్ని గుండెల్లో నాటుతుంది. ఈ నవల లెనిన్ చేత మెచ్చుకో బడింది.



ప్రపంచ వ్యాప్తంగా అనేక భాషల్లో అనువాదమై, తెలుగులోనూ విస్తృత ప్రచారం పొందింది. ఎప్త్రవ రాశీషవతీ ణవజ్ఞ్రం నాటకంలో గోర్కీ, పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న వర్గాల జీవితాన్ని నిర్మొహమాటంగా చిత్రించాడు. మానవ అశక్తి, ఆశ, నిరాశలను గాఢంగా దర్శించిన ఈ నాటకం, తాత్వికతకు చేరువైన వాస్తవిక చిత్రణగా నిలుస్తుంది. "నా బాల్యం", "నా విశ్వవిద్యాలయాలు" వంటి స్వీయ చరిత్రాత్మక రచనలు గోర్కీ జీవితాన్ని అక్షర రూపంలో చెరిపి వేయకుండా నిలిపే ప్రయత్నంగా పేర్కొనవచ్చు. రచయిత గానే కాక, రాజకీయ చింతన కారుడిగా గోర్కీ ప్రభావం విశేషం. సోషలిస్ట్ భావజాలాన్ని సమర్థించిన గోర్కీ బోల్షెవిక్ విప్లవానికి మద్దతు తెలిపాడు. లెనిన్‌తో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నా, కొంతకాలం స్టాలిన్ విధానాలను విమర్శించాడు. కానీ తరువాత అధికారంతో మెలగడం ప్రారంభించాడు. ఈ మార్పు ఆయన వ్యాపకమైన విప్లవ ఆత్మ చింతనకు సంకేతంగా మారింది. గోర్కీ రచనలు కాలాతీతమైన సామాజిక సందేశాల ప్రతి రూపాలు. వాస్తవికత, మానవతా స్పర్శ, శ్రమ జీవుల జీవన పోరాటాలే ఆయన సాహిత్య శైలికి మూలాధారాలు. సోవియట్ యూనియన్‌లో ఆయన పేరు మీద నగరాలు, వర్సిటీలు, సంస్థలు స్థాపించ బడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా విప్లవ కారులకు, సామాజిక సంస్కర్తలకు ఆయన రచనలు ప్రేరణగా నిలిచాయి. గోర్కీ జీవితం మనకు ఒక మూల సందేశాన్ని అందిస్తుంది ం సాహిత్యం వినోదానికి మాత్రమే కాదు, సమాజాన్ని మేల్కొలిపే శక్తిగా నిలవాలన్నది నిజమైన రచయిత ధర్మం. దుఃఖాల దారుల్లో నడిచి వెలుగుకు దారిచూపిన ఆయన జీవితమే ఈ ధర్మానికి ప్రత్యక్ష సాక్ష్యం. అన్యాయానికి ఎదిరించిన కళాన్ని, సమాజ మార్పుకు శబ్దాన్ని అందించిన కలాన్ని గోర్కీ కలం మలిచింది. అలాంటి కలం నుంచి జారిన ప్రతి అక్షరం ం సమాజపు మార్పు కోసం శ్రమజీవుల గుండె చప్పుళ్ళ ప్రతిధ్వనిగా మారింది. మాక్సిం గోర్కీ రచనలు యుగయుగాలకూ సామాజిక సమరానికి

# గండవరం జీవితం నాటక రంగానికి అంకితం

గండవరం సుబ్బరామిరెడ్డి (1937 - జూన్ 18, 2017) ప్రముఖ నాటక రచయిత, నటులు, దర్శకులు, నిర్వహకులు, విమర్శకులు. ఆయన 1937 సంవత్సరంలో జానకమ్మ, బలరామిరెడ్డి దంపతులకు నెల్లూరు జిల్లా లోని గూడూరులో జన్మించారు. ఉన్నత పాఠశాల చదువు గూడూరులో పూర్తిచేసి, నెల్లూరు లోని వి.ఆర్.కాలేజీలో బి.ఏ పట్టభద్రులయ్యారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సహాయ కార్యదర్శిగా పనిచేసి, 1995లో పదవీ విరమణ చేశారు. 1952నుండే రంగస్థలంతో అనుబంధం ఉంది. విద్యార్థిగా ఉన్నప్పుడే మమత అనే నాటిక రాసి స్కూలు వార్షికోత్సవాలలో ప్రదర్శింప చేసారు. నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ఏది మార్గం అనే నాటిక రాసి ప్రదర్శింపచేసి, ఉత్తమ నిర్వహణ బహుమతి పొందారు. నాటక రచన, పాత్ర పోషణ, విమర్శ, పరిశోధన వీరి ప్రత్యేకతలు. మన ఊరు, శిఖరం కూలింది, వెంటాడే నీడలు అనే రంగస్థల నాటికలు, నీరు పల్లమెరుగు, చీమలు పెట్టిన పుట్టలు, నయనతార అనే రేడియో నాటకాలు రాశారు. వెలుగు పూలు అనే కార్యక్రమానికి 105 ఎపిసోడ్‌ల స్క్రిప్ట్ రాశారు. నాటకరంగం పై సుమారు 300 వ్యాసాలు వివిధ పత్రికలకు రాశారు. తెలుగు నాటకరంగం పైన, అటు పాశ్చాత్య నాటకరంగం పైన పరిశోధన చేసి ఆధునిక తెలుగు నాటకం అనే పుస్తకంగా 1860నుంచి 1985 వరకు వచ్చిన మార్పులు రాశారు. గ్లింప్సెస్ ఆఫ్ తెలుగు డ్రామా అనే పేరుతో ఇంగ్లీషులో తెలుగు నాటక రచయితల రచనలపైన గ్రంథం రచించారు. మూడు ప్రసిద్ధ నాటకాలు అయిన వరవిక్రయం, నిజం, గయోపాఖ్యానం పైన విమర్శనాత్మక గ్రంథాలు రాశారు. ఆంధ్రదేశంలోని తెలంగాణ, ఆంధ్రా రాయలసీమ జిల్లాలలోనే కాక రాష్ట్రేతర పరిషత్తుల్లో కూడా నిర్వహించిన ఎన్నో నాటక పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. అనేక ప్రతిష్ఠాత్మక పరిషత్ నాటకాలకు 77సార్లు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. అమెరికాలోని తెలుగు సంస్థ ఆటావారు 1998లో నిర్వహించిన ప్రపంచ నాటక రచన పోటీలకు కూడా న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. సుమారు మూడుసార్లు అమెరికాలో పర్యటించి అక్కడి రంగస్థల విశేషాలను గమనించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన గ్రంథానికి సంగ్రహ సంపాదకులుగా వ్యవహరించి నాటక విజ్ఞాన సర్వస్వం అనే గ్రంథాన్నినాటి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఉత్తమ సాహితీ విమర్శకునిగా ఆరాధనా జవ్వాది ట్రస్ట్, లలిత కళాసమితి వారి ఉగాది పురస్కారం, విశేష నాటక రంగ కృషివలుడుగా నార్ల ఫౌండేషన్‌వారి పురస్కారం, అభినయ స్టేజ్ అవార్డ్ తంగిరాల కృష్ణప్రసాద్ స్మారక అవార్డులు పొందారు. జీవన సాఫల్య పురస్కారం (ప్రగతి కళామండలి, సత్తెనపల్లి- త్యాగరాయ గానసభ, హైదరాబాదు, 8 ఆగస్టు 2016 తదితర అవార్డులు అందు కున్నారు. గూడూరులోని సాంస్కృతిక సమ్మేళనం, కాళిదాసు కళానికేతన్ లకు వ్యవస్థాపక సభ్యులుగా ఉంటూ సుమారు 50 సంవత్సరాలపాటు రాష్ట్రస్థాయి నాటక పోటీలు, సంగీత

# ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం






**సదస్సులో పాల్గొన్న దోకూరి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** భూభారతి దేశ చరిత్రలో అరుదైన చట్టం. రైతుల భూములకు సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి, భవిష్యత్తులో ఎటువంటి వివాదాలు లేకుండా భద్రత కల్పించడమే లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ చెర్ల వెంకట రెడ్డి అన్నారు.టీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి రైతుల హక్కులను కాలరాశింది అని ఒకవైపు తమకు కావాల్సిన వారికే భూములు కట్టబెట్టి, తిరిగి సవరణకు అవకాశం లేకుండా చేసింది.అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టం ద్వారా పేదలకు పంచిన 26 లక్షల ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పార్ట్ బి లో పెట్టి, విచారణ లేకుండా పెద ప్రజల హక్కులు లాక్కుంది.అని ప్రజా ప్రభుత్వంలో భూ భారతి చట్టం ద్వారా ప్రజలకు సరియైన న్యాయం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎం ఆర్ ఓ నాగార్జున, ఆర్ ఐ శ్రవణ్ కుమార్, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ అంజయ్య గౌడ్ ,మాజీ ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి, ఎం అంబాజీ, టి వెంకటయ్య ముదిరాజ్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పి రమేష్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బి. నర్సింలు, ఎం.ఏ.అజీజ్, మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, పి అశోక్ బాబు డి .తిరుపతి రెడ్డి, టి కృష్ణయ్య గౌడ్, రవీందర్ గౌడ్, రేణు రెడ్డి, రాజేందర్ నాయక్, బి యాదగిరి, ఎల్ మల్లేష్,పి విష్ణు, చౌదర్ పల్లి, మాధయ పల్లి, ఇశ్రాయపల్లి, చెన్నంపల్లి వెంకటాపూర్, సంగయ పల్లి వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

# పిల్లలు చదువుతోపాటు ఇతర రంగాల పట్ల ఆసక్తి చూపాలి

**ప్రపంచ స్థాయి తొమ్మిదో అవార్డు అందుకున్న ప్రపంచ అవార్డు గ్రహీత శేఖర్ మాస్టర్**

**మాజీ మంత్రి చిత్తరంజన్ దాసు**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** పిల్లలు చదువుతోపాటు ఆటలు డాన్స్ డ్రాయింగ్ లాంటి కలలపై దృష్టి సారించాలని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ కోరారు. జె ఎస్ డాన్స్ అకాడమీ శేఖర్ మాస్టర్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణములోని శుభం ఫంక్షన్ హాల్లో వేసవి డ్యాన్స్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ. విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా కలల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని సూచించారు. చిన్నప్పటినుండి కలలను గుర్తించి తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

**వండర్ బుక్ ఆఫ్ రికార్డు అవార్డును అందుకున్న శేఖర్ మాస్టర్**

కల్వకుర్తి పట్టణానికి చెందిన డ్యాన్స్ మాస్టర్ శేఖర్ 2005 వండర్ బుక్ ఆఫ్ రికార్డును సాధించారు. 39 నిమిషాలలో 24 పాటలతో నాన్ స్టాప్ గా చిన్నారుల భరతనాట్యం, పేరణి, జానపద. భక్తి .దేశభక్తి. పాటలపై చక్కటి అభినయం ప్రదర్శించినందుకు గాను, వండర్ బుక్ ఆఫ్ రికార్డు సాధించారు శుభం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వేడుకకు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ నరేందర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై డాన్స్ మాస్టర్ శేఖర్ ప్రపంచ అవార్డు గ్రహీత కు వండర్ బుక్ ఆఫ్ రికార్డు ప్రతినిధి ధ్రువీకరణ పత్రంతో పాటు పథకాలు అందించారు ప్రస్తుతం వండర్ రికార్డు సాధించిన శేఖర్ మాస్టర్ ప్రపంచ దేశాలలో ప్రసిద్ధిగాంచిన ఎనిమిది వరల్డ్ రికార్డులు సాధించడం సంతోషకరమని వాళ్లలో ఉన్న మరికొన్ని రికార్డుల కై నా లక్ష్యంతో ఉన్నానంటూ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ కమిషనర్ మహమ్మద్ షేక్. శివ. ఎంఈఓ శంకర్ నాయక్. లయన్స్ క్లబ్ నటరాజన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటర్ విజిలెన్స్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, డాక్టర్ యశోద భాయ్, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, వెటర్నరీ డాక్టర్ నాగరాజు, మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్, టిఆర్ఎస్వి నాయకులు గణేష్. డాన్స్ స్టూడెంట్స్ తల్లిదండ్రులు డాన్స్ స్టూడెంట్స్. కృతిక .ఆరాధ్య. గీతిక. అనునిచ్చల.మహిత. జోషిత. తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సత్కారం





**కళారంగంలో ఖని ఐకాన్ మేజిక్ రాజా**

**బ్రహ్మరథం పట్టిన కళాకారులు, కళా సంఘాల ప్రతినిధులు**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాను స్థానిక కళాకారులు, కళాసంఘాల ప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కళారంగంలో ఆయన ప్రతిభను, చేసిన సేవలను కొనియాడారు. ఇటీవల హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలలో రాజా స్ఫూర్తి పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని నిరీక్షణ ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి కళా సంఘాల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం రాజాకు ఆత్మీయ సన్మానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అవకాశాలు అందుబాటులో లేని రోజుల్లో.. ప్రత్యక్ష గురు శిక్షణ లేకుండా రాజా పలు కళలలో ప్రావీణ్యం సంపాదించడం, పలు రాష్ట్రాలలో ప్రదర్శనలివ్వడమే కాకుండా.. లెక్కకు మిక్కిలి అవార్డులు, పురస్కారాలు అందుకోవడం అభినందనీయమన్నారు. రాజా కవి, రచయిత, వ్యాఖ్యాత, ఇంద్రజాలికుడు, ధ్వన్యనుకరణ, మూకాభినయ కళాకారుడిగా, వెంట్రిలాక్విస్ట్, నటుడిగా, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో చిరపరిచితులన్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బహిరంగ సభలకు వ్యాఖ్యాతగా వ్యవహరించడం రాజా ప్రతిభకు నిదర్శనమన్నారు. వర్ధమాన కళాకారులకు రాజా మార్గదర్శిగా నిలవాలన్నారు. కళాసంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిరీక్షణ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.చంద్రపాల్, ఇప్టా జాతీయ ఉపాధ్యక్షులు కే.స్వామి, ప్రజానాట్యమండలి, సాంస్కృతిక సారథి, కృషి, శిల్పి, శ్రీలక్ష్మీ నరసింహ, వీరాంజనేయ, స్నేహ, బాలాజీ ఫైన్ ఆర్ట్స్, నటరాజ నృత్య నికేతన్, బిట్ బిట్ డ్యాన్స్ అకాడెమీ, యూ ట్యూబర్స్ అసోసియేషన్, బీసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు దయా నర్సింగ్, కాసిపాక రాజమౌళి, పొన్నం విజయకుమార్ గౌడ్, దేవి లక్ష్మీనర్సయ్య, మొగరం రాంశంకర్, గట్టయ్య, మేజిక్ హరి, నాగెల్లి సాంబయ్య, కొండ్ర రాధాకృష్ణ, కోల కృష్ణ, తిప్పబత్తిని అంజయ్య, మేజిక్ శశి, వేముల అశోక్, కుమార్ పటేల్, పులియాల సతీశ్ కుమార్, గుమ్మడి పెద్దులు, నూకల మొండి, నాగుల శ్రీనివాస్, బీర్క లక్ష్మణ్, గొట్టె నాగరాజు, లెల్ల వెంకటేశ్వరరావు, అట్ల జగ్గయ్య, పులిపాక దేవా, గద్దల శశిభూషణ్, రాజేశ్వరరావు తదితరులు పాల్గొని రాజాను అభినందించారు.

## శ్రీ లలితా సహస్రనామ స్తోత్రపారాయణం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రతి మంగళవారం దత్తగిరి కాలనీ సరస్వతి మందిరంలో గణపతి ప్రార్ధన శ్రీ సంకట మోచన గణపతి స్తోత్రం శ్రీ లలితా సహస్రనామ స్తోత్రపారాయణం శ్రీ పంచరత్నం శ్రీ దేవి అపరాధ క్షమాపణ స్తోత్రం దక్షిణా మూర్తి స్తోత్రం కృప కష్టకం హనుమాన్ చాలీసా పారాయణం కాలభైరవాష్టకం పారాయణం చేశారు

## అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఘనంగా సన్మానం



**అగ్నిధారన్యూస్ ఖమ్మం** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. డాక్టర్ దివ్యమూర్తి తమ గ్రామానికి రావడం సంతోషకరమని గ్రామ పెద్దలు తెలియజేశారు. ఈ సన్మానం జరగడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 114 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓ బి సి జిల్లా ఉపాధ్యక్షులు బోయిన వేణు, మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పతానపు నాగయ్య, సొసైటీ మాజీ డైరెక్టర్ తీగ రమణయ్య, సూరేపల్లి జ్ఞాన రత్నం కట్టెకోల వెంకటేశ్వర్లు, పతానపు కొండలు, పందితి వీరయ్య, కోసూరి రాజిబాబు రాచకొండ రాము, కాలంగి చంద్రావు, తీగ బ్రహ్మం, కొండలు, కాళంగి వీరబాబు, యడపల్లి రాంబాబు, ఆదాము, లక్క గోపి, లక్క నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలను గౌరవించకుండా, కెటీఆర్ ప్రవర్తించడం సిగ్గుచేటు

**సింగిల్ విండో డైరెక్టర్ అట్ట వెంకట గౌడ్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, చట్టానికి ఎవరూ అతీతులు కారు అని చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించడం నేర్చుకో కేటీఆర్ ఆరోపణలు నిరూపించు కోవాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉంది అని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు.ప్రభుత్వ వ్యవస్థలను కించపరిచే విధంగా మాట్లాడటం బీఆర్ఎస్ పార్టీకే నష్టం ఇలాంటి నాయకత్వం పార్టీ భవిష్యత్తును దెబ్బతీస్తుంది అని మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు.

## నిరుపేద కుటుంబ అమ్మాయి చదువులకు ఉప్పల చారి ట్రాబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదారాబాద్ లోని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కార్యాలయంలో నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి పై చదువులకు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర మాజీ తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ విద్యార్థి పై చదువులకు 20,వేల రూపాయల చెక్కు అందజేయడం జరిగింది. సందర్భంగా ఉప్పల వెంకటేష్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప్పల ట్రస్ట్ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు సిద్ధగొని రమేష్ గౌడ్. కొప్పు కృష్ణయ్య, సిద్ధగొని యాదగిరి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాన సత్రానికి అధ్యక్షులుగా రమేష్

## బచ్చురామ్ ను ఘనంగా సన్మానించిన గద్వాల జిల్లా ఆర్యవైశ్యులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ శక్తిపీఠమైన అల్లంపూర్లో వాసవినిత్య అన్నదాన సత్రంఅధ్యక్షునిగా కల్వ రమేష్ 40 ఓట్లతో విజయం సాధించినారు.ఇట్టి వాసవి నిత్య అన్నదాన సత్రానికి కార్య సమావేశంలో వనపర్తి పట్టణ కన్యకా పరమేశ్వరి గుడిఆర్యవైశ్య సంఘానికి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బచ్చు రాముకి కుడా ఘనంగా శాలువాలతో సన్మానించడం జరిగింది.వనపర్తి లో ప్రముఖ వ్యాపారవేత్త మారం బాల్లీశ్వరయ్యకి వనపర్తి ఆర్యవైశ్య సంఘ మాజీ కన్వీనర్ పూరి బాలరాజుకి వాసవి అన్నదాన సత్రానికి ఉపాధ్యక్షులుగానియమించడం జరిగింది.ఈ విధంగా వనపర్తి జిల్లాలో పెద్ద ఎత్తున వనపర్తిలో సేవ చేయడానికి ఆర్యవైశ్యులు ముందు ఉంటారని రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురినిసన్మానం చేయడం జరిగింది, వనపర్తి ఆర్యవైశ్య గుడిని ముందుకు తీసుకెళ్లాలని, ఆర్యవైశ్యులకు వాసవి ఫంక్షన్ హాల్ కట్టియాలని రమేష్ రమేష్ అన్నారు. అనంతరం బచ్చు రాముకి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. గద్వాల జోగులాంబజిల్లా నుండి తప్పకుండా సహాయ సహకారాలందిస్తామని వారు ఉన్నారు. అనంతరం వనపర్తి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ ఆర్యవైశ్యులకే కాదు ఇతర కులాలకు కూడా అతి తక్కువ కిరాయి ఇవ్వబడునని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో లెగిసెట్టి సాయి ప్రసాద్ ఎల్ అశోక్, కేకే, మూర్తి తదితరులు ఉన్నారు.

## యోగ తోనే సంపూర్ణ ఆరోగ్యం యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండిడ్:** గండీడ్ యునాని హాస్పిటల్ కేంద్ర ప్రభుత్వం మరియు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాల రెడ్డిపల్లి పాఠశాలలో యోగాను ప్రారంభించడం జరిగింది. ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ప్రతిరోజు సూర్య నమస్కారాలు ఆసనాలు మరియు జ్ఞాపకశక్తి పెంచుకోవడానికి ప్రాణయామం యోగ ముద్ర,జ్ఞానముద్ర ఆది ముద్ర సూర్య ముద్ర, ముద్ర ప్రాణయమాలు చేయించడం జరిగింది ప్రతిరోజు ఉదయం యోగా చేస్తే ఆరోగ్యంగా మనసు ప్రశాంతంగా ఉంటుందని సూచించడం జరిగింది ఆయుర్వేదిక్ డాక్టర్ శిల్ప మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే యోగాను అలవాటు చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. వర్షాకాలం ప్రారంభం కాబట్టి విద్యార్థులకు చేతులు ఎలా కడుక్కోవాలో అవగాహన కల్పించారు.ప్రిన్సిపాల్ రాగిణి మాట్లాడుతూ విద్యార్థులకు నిత్యం యోగా చేస్తూ ఉంటే రాబోయే కాలంలో ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని చెప్పడం జరిగింది. అంతర్జాతీయ యోగ డే ఈనెల 21 ఘనంగా నిర్వహించాలని ఆయుష్ శాఖ పేర్కొంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాగిణి ,గండీడ్ యునాని హాస్పిటల్ యోగ ట్రైనర్ మహిపాల్ రెడ్డి, ఆయుర్వేదిక్ డాక్టర్ శిల్ప, ఏఎన్ఎం నర్సులు , మరియు ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమరానికి సిద్ధం కావాలి

- ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- పదేళ్ల పాలనపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**అగ్నిధార న్యూస్ మంథని :** గత ఏప్రిల్ మాసంలో వరంగల్ జిల్లాలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సక్సెస్‌ను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ కార్యకర్త స్థానిక సమరానికి సిద్ధం కావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మంథని పట్టణంలోని రాజగృహాలో నియోజకవర్గంలోని ఆయా మండలాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ సభను ఏ విధంగా సక్సెస్ చేశామో అదే రీతిలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తాను చాటాలని అన్నారు. సభను సక్సెస్ చేయడంలో కృషి చేసిన ప్రతీ కార్యకర్త, నాయకుడికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని, ఈ క్రమంలో గ్రామాల్లోని నాయకులు సంసిద్ధం కావాలన్నారు. ముఖ్యంగా గత 17నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవలంబిస్తున్న విదానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇచ్చిన హమీలు నెరవేర్చక పోగా ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందనే విషయాన్ని ప్రజలకు అర్థం అయ్యేలా చెప్పాలన్నారు. గత పదేళ్ల పాలనలోబీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. స్థానిక సమరంలో ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు దశా దిశా నిర్ధేశం చేశారు. అనంతరం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ యొక్క ఒక ప్రస్థానం బుక్‌ను ఆయన ఆవిష్కరించి కార్యకర్తలు నాయకులకు అందజేశారు.

## కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లై ఓవర్‌ను పరిశీలించిన జీహెచ్ఎంసి కమిషనర్

**హైదరాబాద్ :** గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి టూ కొండాపూర్ మల్టీ లెవల్ ఫ్లైఓవర్ త్వరలో అందుబాటులోకి రానుంది. ఆ పనులను జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ మంగళవారం పరిశీలించారు. త్వరలో ఈ ఫ్లైఓవర్ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. జీహెచ్ంఎసి 178 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్ నిర్మాణం చేసింది.1.2 కిలోమీటర్ల పొడవు.24 మీటర్ల వెడల్పు.ఆరు లేన్ల తో ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే గచ్చిబౌలి ప్రాంతం లో ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన థర్డ్ లెవెల్ ఫ్లైఓవర్ ఇది. ఓఆర్ఆర్ నుండి కొండాపూర్, హఫీజ్ పేట్ మార్గాల్లో వెళ్లే వాహనాలకు రాకపోకలు ఈజీ కానున్నాయి. ఫ్లైఓవర్ ద్వారా హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ కు కనెక్టివిటీ మెరుగయింది. కొండాపూర్ నుంచి ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే వారికి గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ చిక్కులు లేకుండా ఫ్లైఓవర్ పై నుంచి జర్నీ సులభం కానుంది..

## యశస్విని నాయక్ మెడికల్ విద్యకు అన్ని విధాలుగా సహకరిస్తా

యశాస్విని అభినందించి శాలువతో సన్మానించిన ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమన్ గల్ మండలం నుచ్చుగుట్ట తండాకు చెందిన గిరిజన కుటుంబానికి చెందిన వర్త్యావత్ యశస్విని నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో ఆర్థిక పరిస్థితుల వలన తన చదువుకు ఇబ్బంది కలగకుండా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో వెలువడిన మెడికల్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 445 ర్యాంకుని సాధించి ఉత్తమ ఫలితాలు కనబరిచిన గిరి పుత్రిక యశస్విని సన్మానించిన ఉప్పల వెంకటేష్ పేదింటి గిరిజన బిడ్డ యశస్విని మెడిసిన్ పూర్తి చేయడం కోసం పూర్తిగా ఉప్పల చారిటబుల్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అండగా నిలుస్తానని చెప్పడం జరిగింది.గిరిజన లంబాడ తండాల్లో పుట్టి, కన్నా తల్లిదండ్రుల కష్టాలను చూస్తూ పెరిగి నేడు ఉస్మానియా,గాంధీ వంటి మెడికల్ కళాశాలలో సీటును సాధించిన యశస్విని ఎంతోమంది గిరిజన బిడ్డలకు ఆదర్శమని ఉప్పల వెంకటేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కుటుంబ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద విద్యార్థి చదువుకు భరోసా

ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం సంఘాయిపల్లి గ్రామలోని నిరుపేద కుటుంబానికి చెందిన రమాదేవి భర్త నరేష్ అకాలంగా మరనించడంతో ఒంటరిగా బిడ్డ పల్లవిని చదివించలేక ఇబ్బంది పడుతున్నానని అని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగా వెంటనే స్పందించి చదువుకి పేదరికం అడ్డు రాకూడదు అని పల్లవి చదువు కోసం అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు . ఈ సందర్భంగా పల్లవి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, మాజీ జడ్పీటీసీ నర్సింహా, మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటనికి పాలాభిషేకం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో రైతు భరోసా నిధులు ఏక కాలంలో కేటాయించి రైతు ల ఖాతాలలో జమ చేసి నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపి మల్లు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్ర పటానికి పాలబి షేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో,పీసీసీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మిట్టపల్లి అంజయ్య గుప్త ఎం.డి.అజీమ్ డి.సి.సి కార్య దర్శి రవీందర్ యాదవ్ ,మాజీ ఎంపిటిసి రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మిద్ద చెన్నకేశవులు, ఇంద్ర కంటి శివ కుమార్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోల్లయాదగిరి ముదిరాజ్, రేణు రెడ్డి, మల్లేష్, తుమ్మ నరసింహ, హరి మోహన్ రెడ్డి, రమేష్, శేఖర్, వెంకటేష్,తది తరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే భూభారతి

రెవెన్యూ సదస్సులో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** మండల కేంద్రంలోని దుప్పల్లి గ్రామంలో రైతుల సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ ప్రభుత్వం భూభారతిని రూపొందించిందని రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామంలో మంగళవారం నాడు నిర్వహించిన రెవెన్యూ సదస్సును పరిశీలించి అధికారులతో మాట్లాడారు. బాధితుల నుండి వచ్చిన దరఖాస్తులు, వారి సమస్యల పట్ల సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. దరఖాస్తులన్నింటినీ ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. సమస్యలపై రైతులు అందించే ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించాలని వెల్లడించారు. కార్యక్రమంలో తహసిల్దార్ జెకే మోహన్, రెవెన్యూ అధికారులు రాజేశ్వరి, సుచరత, శ్రీధర్, దుప్పల్లి గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గం లోని ప్రతి పల్లెకు సాగు నీరు అందించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుండి ప్రజా సమస్యలపై స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం ఉద్యమాలను రూపొందించి పోరాడాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేటందుకోసం జాప్యం చేస్తున్నదని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లుసంఖ్య పెంచాలని కట్టుకునే ప్రతి అర్హత కలిగిన పేదవానికి శరతులు లేకుండా ఇవ్వాలనిఅన్నారు. రెండు లక్షల రుణమాఫీ ఇప్పటికైనా రైతులందరికీ రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని అన్నారు.ప్రధానంగా కల్వకుర్తి ఎత్తి పోతుల పథకం ద్వారా రైతులకు నియోజకవర్గంలోని ప్రతి పల్లెకు సాగునీరు అందించి రైతులని ఆదుకోవడం కోసం కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి బడ్జెట్ కేటాయించి కల్వకుర్తి క్రింది భాగం గ్రామాలకు ప్రతి పల్లెకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, సిపిఎం జిల్లా నాయకులు ఏపీ. మల్లయ్య, పులిజాల పరశురాములు, సిపిఎం కల్వకుర్తి ఏరియా కమిటీ సభ్యులు యాదయ్య సాయిలు, వెంకటయ్య, రైతు సంఘం మండల కన్వీనర్, పాల రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి మహిళా సంఘం నాయకురాలు గున్నమ్మ, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ బొల్లె జగన్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్పతి నాయక్,తది తరులు పాల్గొన్నారు.

## చట్టాలను గౌరవించకుండా, న్యాయానికి అతీతంగా కెటీఆర్ ప్రవర్తించడం సిగ్గుచేటు

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, చట్టానికి ఎవరూ అతీతులు కారు అని విజయ్ కుమార్ రెడ్డి అన్నారు.చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించడం నేర్చుకో కేటీఆర్ఆరోపణలు నిరూపించు కోవాల్సిన బాధ్యత కేటీఆర్‌పై ఉంది ప్రభుత్వ వ్యవస్థలను కించపరిచే విధంగా మాట్లాడటం బీఆర్ఎస్ పార్టీకే నష్టం ఇలాంటి నాయకత్వం పార్టీ భవిష్యత్తును దెబ్బతీస్తుంది. ఆయన అన్నారు.

## ముఖ్య మంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

ఆహార భద్రత కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలములోని గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ముంతాజ్ బేగం గత కొంత కాలం క్రితం అనారోగ్యానికి గురి కావడం జరిగింది. వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధి కి ధరకాస్తూ చేసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరయిన టువంటి 15,000రూపాయల చెక్ బాధితురాలు భర్త చాంద్ పాషా కి బి ఆర్ ఎస్ పార్టీ తలకొండపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో, సింగల్ విండో డైరెక్టర్ శిరీష కృష్ణయ్య, బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య ఇట్యాల రవీందర్, అశోక్ గౌడ్, విజేందర్, కొండల్, మల్లేష్, యాదయ్య, శరత్, ప్రవీణ్, బొంబాయి రాజు, సింహం, లక్ష్మి నారాయణ,శ్రీను, తులసిరామ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహన కసరత్తు జరుగుతున్న నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పలు బీసీ, కుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ విషయమై రాజకీయ పార్టీలపై ఒత్తిడి పెంచేందుకు 18న నగరంలోని ధర్నా చౌక్ మహా దీక్ష చేపట్టనున్నట్లు తెలిపాయి. బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక సంస్థలు జరపకుంటే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతామన్నాయి. బషీర్ బాగ్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు డి. సురేశ్, కె. జనార్దన్ గౌడ్, తదితరులు పాల్గొని మాట్లాడారు.

http://www.agnidharanews.com అగ్నిధార నిజాల నిప్పు కణిక

# సొంత సామాజిక వర్గంలో అసంతృప్తులు




**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మీద ఆ సామాజికవర్గం అలకబూనిందా? ఎప్పుడూ పైచేయిగా ఉండే?. మమ్మల్ని ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ నారాజ్ అవుతున్నారా? ఇటీవల జరిగిన పరిణామాలను ఆ కుల పెద్దలు అస్సలు జీర్ణించుకోలేకపోతున్నారా?అధికార పార్టీ మీద కోపంగా ఉన్న ఆ సామాజికవర్గం ఏది ఎక్కడ తేడా కొట్టింది? తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంటేనే. రెడ్ల పార్టీ అని ఓ ముద్ర ఉంది. రాజకీయ వర్గాల్లో కూడా ఇదే విస్తృతాభిప్రాయం. లెక్కల ప్రకారం చూసుకున్నా కూడా ఆ సామాజిక వర్గం ఓటు బ్యాంక్ ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీకే అండగా ఉంటుంది. అలాగే. పార్టీలో కూడా రెడ్డి నాయకులదే పైచేయిగా నడుస్తూ ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అయినా విభజన తర్వాత తెలంగాణలో అయినా ఇది అనాదిగా వస్తున్నదే. తెలంగాణలో కూడా ఇప్పటిదాకా జరిగిన అన్ని పరిణామాల్లో రెడ్డి నేతలదే పైచేయి అయిందిగానీ ఇటీవల జరుగుతున్న పరిణామాలతో ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత తగ్గుతోందా అన్న అనుమానాలు వస్తున్నాయట. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసిన తర్వాత సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలన్న అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాటా ఇవ్వాలని డిసైడ్ అయినట్టు చెప్పుకుంటున్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా మాల, మాదిగ, బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేసింది ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ చరిత్రలో ఏ పదవుల భర్తీ అయినా అందులో కచ్చితంగా రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఉండేది. కానీ తాజాగా జరిగిన మంత్రివర్గ విస్తరణలో రెడ్లకు చోటు లేకుండా పోయింది. దీంతో ఆ సామాజికవర్గం అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. పైగా ఆశావహుల్లో రెడ్డి నాయకులే ఎక్కువగా ఉండటంతో అసంతృప్త స్థాయి కూడా ఎక్కువగా ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇది రోజురోజుకూ పెరిగిపోతున్న క్రమంలో మరో కొత్త వాదన వినిపిస్తోంది పార్టీ వర్గాల్లో. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత జరిగే విస్తరణలో రెడ్లకు ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని అంటున్నారు.ఇటీవల కాంగ్రెస్ పార్టీలో పదవుల భర్తీ కూడా జరిగింది. ఉపాధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శి పదవుల భర్తీలో కూడా జనాభఆ ప్రాతిపదికన తీసుకున్నారు. ఇందులో 68 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు కేటాయించారు. అంతవరకు బాగానే ఉందిగానీ అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు కొందరు పార్టీ నాయకులు. సామాజిక న్యాయం చేయాలన్న ఆలోచన మంచిదే గానీ పార్టీకి వెన్నెముకగా ఉన్న సామాజిక వర్గాలను దూరం చేసుకోవడం కూడా మంచిది కాదంటూ సలహాలిస్తున్నారట. అటు సోషల్ జస్టిస్ పేరుతో కనీసం ప్రభుత్వం కానీ? పార్టీ నాయకత్వం గానీ జనంలోకి వెళ్లి చర్చించే ప్రయత్నం చేయడం లేదు. తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం పనులు చేసుకుంటూ పోతోందిగానీ ఆ విషయాన్ని ఆయా వర్గాలకు చేర్చాల్సిన పార్టీ మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి కార్యాచరణ తీసుకోలేదు. దీంతో కొత్తగా అమలు చేస్తున్న సామాజిక న్యాయం కారణంగా ఏయే వర్గాలు ఎంత బెనిఫిట్ అవుతాయన్న వివరాలు కనీసం ఆ కులాలకు కూడా చేరడం లేదు. ఇలాంటి వాటిని పూర్తిస్థాయిలో చెప్పుకోగలిగినప్పుడే ఇటు పార్టీకి, అటు ప్రభుత్వానికి ఉపయోగం అన్నది నేతల అభిప్రాయం. కానీ అంతా అలా మాట్లాడుకునే వాళ్ళేగానీ క్షేత్ర స్థాయిలో చెప్పే ప్రయత్నం మాత్రం ఎవ్వరూ చేయడం లేదన్న అసంతృప్తి పెరుగుతోంది. పార్టీకి వెన్నంటి ఉన్న సామాజిక వర్గాలకు దగ్గరవడం ఒక ఎత్తయితే మారుతున్న పరిస్థితుల్లో అనుసరించే వ్యూహాలను జనంలోకి విస్తృతంగా తీసుకుపోవడం మరో ఎత్తు. కానీ? ఆ పని మాత్రం జరగడం లేదని చెప్పుకుంటున్నారు. పార్టీ నాయకత్వం ఆ దిశగా ఆలోచిస్తేనే ఉపయోగం అన్న అభిప్రాయం బలపడుతోంది. సామాజిక న్యాయం పరంగా మెజార్టీ జనాభాకు మెజార్టీ పదవులన్న సూత్రాన్ని పాటిస్తూ పార్టీకి వెన్నుదన్నుగా ఉండే కులాలను సంతృప్తి పరచడం కత్తిమీద సామే అయినా చాలా జాగ్రత్తగా చెయ్యక తప్పదని అంటున్నారు పరిశీలకులు. దీంతో ప్రస్తుతం నారాజ్‌గా ఉన్న

# లీడర్ అంటున్న కవిత



**హైదరాబాద్ :** బీఆర్ ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'లీడర్' పేరుతో ఆమె యువతకు ఆహ్వానం పలుకుతున్నారు. రాష్ట్ర స్తాయిలో యువతను రాజకీయాల్లోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. దీనిలో భాగంగా తాజాగా తెలంగాణ యువత, మహిళలకు రాజకీయ శిక్షణ అందించేందుకు తెలంగాణ జాగృతి 'లీడర్' కార్యక్రమాన్ని ఆమె ప్రారంభిం చారు. ఇప్పటి వరకు లేని ఈ కార్యక్రమానికి యువత నుంచి మహిళల నుంచి ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. అయితే.. ఈ కార్యక్రమం వెనుక చాలా పెద్ద వ్యూహమే కవిత రచించి ఉంటారని తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఆమె ప్రారంభించారు. అయితే..త్వరలోనే దీనిని జిల్లాల స్థాయికి కూడా తీసుకువెళ్లనున్నట్టు కవిత చెప్పుకొచ్చారు. ఈ శిక్షణలో భాగంగా ప్రశ్నించే తత్వాన్ని, రాజకీయాలను కూడా యువతకు నేర్పనున్నారు. వాస్తవానికి బీఆర్ ఎస్ తరఫున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం లేదు. కేవలం కవిత నేతృత్వంలోని జాగృతి తరఫునే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇటీవల కాలంలో ఆమె బీఆర్ ఎస్ నాయకత్వంపై ఎదురు దాడి చేస్తుండడం.. ఆమె తండ్రి మాజీ సీఎం కేసీఆర్ ను దేవుడు అనడం.. ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయని చెప్పడం తెలిసిందే.ఈ క్రమంలో ఆమె బీఆర్ ఎస్ జెండాను పక్కన పెట్టి జాగృతి పతకాన్ని ధరిస్తుండడం.. కార్యకర్తలు, నాయకులను కలిసినప్పుడు కూడా ఇదే పంథాలో ముందుకు సాగుతుండడం వంటివి ఆమె కొత్త అజెండాకు ఏదో పునాదులు వేస్తున్నారన్న చర్చకు బలాన్నిచేకూరుస్తున్నాయి. అయితే.. దీనిపై స్పష్టత లేకపోయినా.. ప్రస్తుతం చేపట్టిన 'లీడర్' కార్యక్రమం ద్వారా తన సైన్యాన్ని ఆమె స్వయంగా తీర్చిదిద్దుకుంటున్నారన్న చర్చ అయితే రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇలా చేయడం ద్వారా కవిత భవితను రూపొందించుకుంటున్నారని కూడా పరిశీలకులు చెబుతున్నారు. మరి ఇది నిజంగానే ఆమెకు బలాన్ని చేకూరుస్తుందా? లేక.. వ్యూహం ఏంటి? అనేది చూడాలి. ఏదేమైనా.. కవిత ప్రారంభించిన లీడర్ కార్యక్రమం ఏమేరకు

# సెహాభాష్... సరిత

**నల్గొండ :** ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లోనూ రాణించి చరిత్ర సృష్టిస్తున్నారు. తాజాగా.. సరిత అనే తెలంగాణ ఆర్టీసీ తొలి మహిళా బస్ డ్రైవర్‌గా రికార్డు సృష్టించారు. జూన్ 14న డ్యూటీలో చేరిన ఆమె.. మొదటి రోజు హైదరాబాద్ నుంచి నల్గొండ జిల్లా మిర్యాలగూడకు ఆర్టీసీ బస్సు నడిపారు. ఢిల్లీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తించిన సరిత.. ప్రత్యేక అనుమతితో తెలంగాణ ఆర్టీసీలో చేరారు. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన మహిళలు ఇప్పుడు సరికొత్త చరిత్రను లిఖిస్తున్నారు. అన్ని రంగాల్లోనూ తమదైన ముద్రవేస్తున్నారు. తమ నైపుణ్యాలు, ప్రతిభతో గొప్ప విజయాలు సాధిస్తున్నారు. తాజాగా.. తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్‌గా సరిత అనే మహిళ విధుల్లో చేరి రికార్డు సృష్టించింది. డ్యూటీలో చేరిన ఆమె.. మె?దటి రోజు హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు ఆర్టీసీ బస్ నడిపారు. ఇన్నిరోజులు దేశ రాజధాని ఢిల్లీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తించిన సరిత ప్రత్యేక అనుమతితో తెలంగాణ ఆర్టీసీలో చేరారు. పురుషాధిక్య రంగంగా భావించే రవాణా రంగంలో సరిత లాంటి మహిళలు అడుగుపెట్టి సమర్ధవంతంగా విధులు నిర్వర్తించడం స్త్రీ సాధికారతకు నిలువెత్తు నిదర్శనం.యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సీత్య తండాకు చెందిన వాంకుడోతు సరిత జీవితం ఎన్నో కష్టాలు, సవాళ్లతో కూడుకున్నది. వాంకుడోతు రాంకోటి, రుక్కా దంపతులకు ఆరుగురు సంతానంలో ఐదో అమ్మాయి సరిత. నలుగురు అక్కల పెళ్లి కోసం తన తండ్రి ఉన్న మూడెకరాల భూమిని అమ్మివేయడంతో కుటుంబ పోషణ భారమైంది. దీంతో పదో తరగతి మధ్యలోనే చదువు ఆపేసి తండ్రికి చేదోడు వాదోడుగా నిలిచింది. వేసవి సెలవుల్లో దేవరకొండలోని అక్క ఇంటికి వెళ్లిన సరిత తన బావ వద్ద ఆటో నడపడం నేర్చుకుంది. దురదృష్టవశాత్తు కొన్నాళ్లకే బావ అనారోగ్యంతో మరణించడంతో తల్లిదండ్రులు, తమ్ముడితో పాటు అక్క బాధ్యతను కూడా సరిత తన భుజాలపై వేసుకుంది. దేవరకొండ ప్రాంతంలో ఆటో నడపడం మొదలుపెట్టింది.ఆటో నడుపుతున్నప్పుడు ఆకతాయిల అల్లరి ఎక్కువ కావడంతో సరిత తన ఆహార్యాన్ని మార్చుకుంది. జుట్టు కత్తిరించుకుని, ప్యాంటు, షర్టు ధరించి పురుషుడిలా తయారైంది. ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తూ.. ప్రైవేట్‌గా పదో తరగతి పాసై హెవీ మోటార్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా పొందింది. 2010లో నల్లగొండ ఆర్టీసీ డిపోలో డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల కాగా.. సరిత దరఖాస్తు చేసుకుంది. మహిళల నుంచి వచ్చిన ఏకైక దరఖాస్తు ఆమెదే. అయితే ఆ సమయంలో అధికారులు ఆడవారిని డ్రైవర్లుగా తీసుకోలేమని ఆమె దరఖాస్తును తిరస్కరించారు. అయినా సరిత వెనకడుగు వేయలేదు. ఆమె పట్టుదల, ఆత్మవిశ్వాసంతో తన కలను నిజం చేసుకోవడానికి మరింత దృఢంగా ప్రయత్నించింది.కొన్ని సంవత్సరాల పాటు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాల బస్సును కూడా నడిపారు. 2014లో ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ లో డ్రైవర్‌గా ఎంపికయ్యారు. దేశంలోనే ప్రభుత్వ రంగంలో బస్సు నడిపిన మొదటి మహిళా డ్రైవర్‌గా ఆమె గుర్తింపు పొందారు. ఆమె సరోజిని నగర్ డిపోలో పనిచేస్తూ రోజుకు సుమారు 135 కి.మీ బస్సు నడిపేవారు. ఢిల్లీలో ఆమె సేవలకు మంచి గుర్తింపు లభించింది. ఆమె అనేక అవార్డులు, రివార్డులు అందుకున్నారు. 2018లో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం, కిరణ్ బేడీ వంటి ప్రముఖుల చేతుల మీదుగా 'ఉమెన్ అచీవర్స్' అవార్డును అందుకున్నారు.ఢిల్లీలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా ఉండటం, ఖర్చులు ఎక్కువగా ఉండటంతో సరిత తెలంగాణకు తిరిగి రావాలని భావించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి తనకు ఆర్టీసీలో ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆయన రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌లతో మాట్లాడి.. స్పెషల్ రిక్రూట్‌మెంట్ కింద ఆమెకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆమె విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఆర్టీసీలో అవకాశం కల్పించింది.తాజాగా.. హైదరాబాద్ నుంచి మిర్యాలగూడకు బస్సును నడిపి ఆర్టీసీలో తొలి మహిళా డ్రైవర్‌గా రికార్డు సృష్టించారు. మహిళలు కూడా పురుషులతో సమానంగా సవాళ్లతో కూడిన రంగంలో రాణించగలరని నిరూపించి అనేక మందికి స్ఫూర్తిగా నిలిచారు. సరిత ప్రయాణం మహిళా సాధికారతకు ఒక ఉదాహరణ. ఆమె సాహసం, సంకల్పం అనేక మందికి ఆదర్శంగా నిలిచాయి

## రావికంటి రామయ్య గుప్త సేవలు ఆదర్శప్రాయం

**– జయంతి కార్యక్రమంలో వక్తలు**

**అగ్నిధార న్యూస్ మంథని :**కవిగా, ఉపాధ్యాయునిగా రావికంటి రామయ్య గుప్త సమాజానికి అందించిన సేవలు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు కొనియాడారు. రామయ్య గుప్త 89వ జయంతి సందర్భంగా మంగళవారం మంథనిలోని వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు. రామయ్య గుప్త సామాజిక సమస్యలపై అక్షరాయుధాలు సంధించారని, అవినీతి అక్రమాలను నిర్భీతితో ఎండగట్టారని అన్నారు. ఉపాధ్యాయుడిగా వేలమందిని తీర్చిదిద్దారని కొనియాడారు. వారి స్మారకంగా ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా కొండేల మారుతి , రాజమౌళిగౌడ్, బోగోజు శ్రీనివాస్, బత్తుల సత్యనారాయణ, రామడుగు మారుతి, నాగమళ్ల కృష్ణ తదితరులు మాట్లాడారు. రామయ్య గుప్త వ్యక్తిత్వాన్ని, కవిత్వాన్ని వర్ణిస్తూ పుల్లూరు నాగేశ్వర్ రచించిన పద్యాలను రావికంటి మనోహర్ ఆలపించారు.అనంతరం రామయ్య గుప్త తనయుడు రావికంటి శ్రీనివాస్ ను గట్టు నాగన్న తదితరులు ఘనంగా సన్మానించారు. విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంశీ, రమేశ్, ఉపాధ్రక్షుడు కొమురవెల్లి సమ్మయ్య, కన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ ఛైర్మన్ కొత్త శ్రీనివాస్, సుదర్శన్, రావికంటి శ్రీనివాస్, గుండా శైలజ తదితరులు నివాళులు అర్పించి పూలమాలలు సమర్పించారు.

## మైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తా....

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి....**



**అగ్నిధారన్యూస్/పెద్దపల్లి** తెలంగాణ రాష్ట్రంలోమైనార్టీల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలంగాణ కార్మిక, మైనింగ్ శాఖామంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం రోజున పెద్దపల్లికి చెందిన మైనారిటీ నాయకులు మీర్జా అహ్మద్ బేగ్ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మీర్జా అహ్మద్ బేగ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మైనారిటీల కోసం ప్రవేశపెట్టే పథకాలను రాష్ట్రంలోని మైనార్టీలందరికీ అందేటట్టు చూడాలని,రాబోయే అన్ని సంక్షేమ పథకాలతోపాటు ముస్లిం యువతకు నైపుణ్యాభివృద్ధి, విద్యకు ఆర్థిక సాధికారత అవసరమని దానికి తమ వంతు కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మంత్రి డాక్టర్ వివేక్ సానుకూలంగా స్పందించి, మైనార్టీల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సాధ్యమైనంత వరకు సమస్యలను పరిష్కరిస్తనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్జా జావిద్ బేగ్, మీర్జా సాజిద్ బేగ్, మీర్జా మొహిద్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ముందు నిరుపేదల పడికాపులు

**రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రేషన్ షాప్ ల వద్ద నిరుపేదలు ఇబ్బందులు పడి కాపులు కా స్తున్నారు. మూడు నెలల రేషన్ బియ్యం కోసం ఉదయం 6 గంటల నుండి కాళీ బస్తాలు క్యూ లైన్ లో పెట్టి బియ్యం కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. షాపులో బియ్యం ఉన్నప్పటికీ అధికారులు అనుమతి ఇవ్వకపోవడంతో రేషన్ సరఫరా చేయడం లేదు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులు స్పందించి తమకు రేషన్ బియ్యం సరఫరా చేయాలని కోరుతున్నారు..

## ట్రాక్టర్‌పై విన్యాసాలు.. హడలేత్తిన వాహనదారులు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు

**గద్వాల :** ట్రాక్టర్ పై ఓ యువకుడు సినిమా స్టైల్ లో స్టంట్ చేసాడు. దాంతో రహదారిపై వెళ్తున్న వాహనదారులు హడలిపోయారు. జాతీయ రహదారి 44 పై విన్యాసాలు చేస్తూ అందరిని హడలెత్తించి భయభ్రాంతులకు గురి చేశాడు.జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు నుండి ఉండవల్లి మండల పరిధిలోని జాతీయ రహదారిపై యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేసుకుంటూ పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు.జాతీయ రహదారిపై వందల వాహనాలు హై స్పీడ్ తో పరుగులు పెడుతూ ఉంటాయి.. ఈ క్రమంలో ఈ యువకుడు ట్రాక్టర్ పై సాఫీగా పడుకొని డ్రైవింగ్ చేయడంతో పలువురు విడిని సెల్ఫోన్లో చిత్రీకరించారు.జాతీయ రహదారిపై ప్రతిరోజు ఏదో ఒక చోట యాక్సిడెంట్లు జరుగుతూ ఉంటాయి. ఇలాంటి యువకులు చేసే స్టంట్ల వల్ల పలువురు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.ఈ ట్రాక్టర్ సంబంధించిన యువకుడు ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామం చెందిన వ్యక్తి...ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు సీరియస్ గా తీసుకొని ఆ వ్యక్తిని వెను వెంటనే మానవపాడు స్టేషన్ కు పట్టుకొచ్చారు.పుల్లూరు గ్రామానికి చెందిన రామకృష్ణగా గుర్తించారు..ట్రాక్టర్ ఓనర్ ను ట్రాక్టర్ డ్రైవింగ్ చేసిన రామకృష్ణను మానవపాడు ఎస్ఐ చంద్రకాంత్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మందలిస్తూ కౌన్సిలింగ్ ఇచ్చారు.తాను ఎప్పుడు భవిష్యత్తులో ట్రాక్టర్ ను నడపబోనని పోలీసులకు చెప్పాడు.ఈ సందర్భంగా మానవపాడ్ ఎస్సై చంద్రకాంత్ మాట్లాడుతూ? యూట్యూబ్ రిల్స్ కోసం ఎవరైనా సరే రోడ్లమీద బైక్ మీద గాని,ట్రాక్టర్ మీద గాని, కార్లపై గాని విన్యాసాలు చేస్తే చట్టవరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ఏదైనా సరే ఇలాంటి సస్టంట్లు చేస్తే కఠినమైన చర్యలతో పాటు జైలుకు తరలిస్తామని హెచ్చరించారు..

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గురు విద్యార్థులు ఆత్మహత్య

**మంచిర్యాల :** ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఫెయిలయ్యి ముగ్గరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ లోని జయశంకర్ కాలనీకి చెందిన అక్షయ్ అనే విద్యార్థి ఇంటర్ సెకండ్ ఇయర్ గణితం సప్లిమెంటరీ పరీక్షలో ఫెయిల్ అయ్యాడు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం దాస్ తండాకు చెందిన గుగులోత్ హారిక (17) ఇంటర్ మొదటి సంవత్సరంలో బాటనీ పరీక్ష ఫెయిల్ అయ్యి సప్లిమెంటరీ రాయగా అందులోనూ ఫెయిల్ అయింది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహబత్ పూర్ గ్రామానికి చెందిన వెంకటరమణ (18) కుడా ఇంటర్ సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసి అందులో ఒక్క సబ్జెక్టు ఫెయిల్ అయ్యాడు. ముగ్గురూ మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.

## వైఎస్ షర్మిల ఫోన్ సైతం ట్యాప్ !!

**హైదరాబాద్ :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక విషయాలు బయటకు వస్తున్నాయి. వైకాపా అధినేత, ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఫోన్లు ట్యాప్ అయినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ట్యాపింగ్ వ్యవహారంతా అత్యంత గోప్యంగా జరిగింది.వైసిపి అధికారంలో ఉన్న సమయంలో షర్మిల వాయిస్ రికార్డులు అయినట్లు సమాచారం . షర్మిల ఎవరెవరితో మాట్లాడుతుంది అనే సమాచారాన్ని ఎప్పటికప్పుడు " అన్నకు " చేరవేసారు.

## షాద్ నగర్ రాజకీయంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

**షాద్ నగర్ :** రాష్ట్రాన్ని కుదిపేస్తున్న ఫోన్ టైపింగ్ వ్యవహారం షాద్ నగర్ పట్టణం రాజకీయానికి తగిలింది. బీజేపీ నాయకుడు విష్ణు వర్ధన్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుండి టికెట్ ఆశించి, టికెట్ రాకపోవడంతో ఫార్వార్డ్ బ్లాక్ నుండి ఎన్నికల బరిలో దిగారు.

# ఆకట్టుకుంటున్న 'భూ అంటూ భూతం'



నితిన్ హీరోగా నటించిన తాజా చిత్రం 'తమ్ముడు'. శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న "తమ్ముడు" సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'భూ అంటూ భూతం..' రిలీజ్ చేశారు. మేనకోడలు బేబి దిత్యకు మేనమామ నితిన్ ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను చిత్రీకరించారు. 'భూ అంటూ భూతం..' పాటను అజనీష్ లోకనాథ్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేయగా, అనురాగ్ కులకర్ణి, అక్షిత పోల ఆకట్టుకునేలా పాడారు. సింహాచలం మన్నేలా లిరిక్స్ రాశారు. 'భూ అంటూ భూతం..' పాట ఎలా ఉందో చూస్తే – 'భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి..పుట్టగానే నేరుగా నువ్వు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకేనేర్చావే, భయపడి అడుగు ఆపకే..అంటూ సాగుతుందీ పాట.



# ప్యారడైజ్ లక్ష్యానికి అనుకోని బ్రేకులు

న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లోనే అతి పెద్ద ప్యాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ది ప్యారడైజ్ ముందు లాక్ చేసుకున్న విడుదల తేదీ మార్చ్ 26. ఒక రోజు గ్యాప్ తో రామ్ చరణ్ పెద్ది వస్తున్నా సరే వెనక్కు తగ్గకూడదని తొలుత నిర్ణయించుకున్నారు. కానీ తాజా పరిణామాలు ప్యారడైజ్ కు బ్రేక్స్ లా మారుతున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ జరిగినప్పటికీ ఇంకొందరు కీలక ఆర్టిస్టుల డేట్లు అందుబాటులో లేకపోవడంతో పాటు సెట్ వర్క్ మరింత మెరుగు పరచాలనే ఉద్దేశంతో చిన్నవిరామం ఇచ్చారని, తిరిగి జూలై లేదా ఆగస్ట్ లో పునఃప్రారంభమవుతుందని అంతర్గత సమాచారం.ఒకవేళ ఇది నిజమైతే ప్యారడైజ్ మార్చ్ లో రావడం కష్టం. వేసవికి వెళ్లిపోవాల్సి ఉంటుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల వేగంగా తీయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ పరిస్థితులు దానికి సహకరించడం లేదని వినికిడి. నాని కూడా ఎలాంటి కమిట్ మెంట్స్ లేకుండా పూర్తిగా దీనికే అంకితమవుతున్నాడు. బయట ప్రచారం జరుగుతున్నట్టు ఇంకా ఓటిటి డీల్ కాలేదని తెలిసింది. నెట్ ఫ్లిక్స్ రెడీగా ఉన్నా రేట్ విషయంలో కంక్లూజన్ కు రాలేదని అంటున్నారు. చాలా ముఖ్యమైన పాత్రకు మోహన్ బాబుని తీసుకున్నారనే వార్త కూడా అధికారిక ధృవీకరణ దక్కించుకోలేదు. నెలల తరబడి ఇది గాసిప్ గానే ఫిలిం నగర్ వర్గాల్లో తిరుగుతోంది. ఒకరకంగా చెప్పాలంటే భారీ పొటెన్షియల్ ఉన్న పెద్ది, ది ప్యారడైజ్ లు క్లాష్ లేకుండా సోలోగా రావడమే మంచిది. ఒకపక్క పెద్దిని దర్శకుడు బుచ్చిబాబు పరుగులు పెట్టిస్తున్నారు. ఇంకా చాలా టైం ఉన్నప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లకు ఎక్కువ సమయం దొరికేలా చూసుకుంటున్నారు. హైప్ పరంగా చూస్తే దీని మీద విపరీతమైన బజ్ వచ్చేసింది.



# ఈ సినిమాకు వెబ్ సిరీస్ ఎందుకు?

ఎంత పెద్ద బడ్జెట్ తో తీసినా ఎంత క్రేజీ క్యాస్టింగ్ ఉన్నా కంటెంట్ బాలేకపోతే ప్రేక్షకులు నిర్మొహమాటంగా మొదటి షోకే తిరస్కరించే రోజులివి. తెరవెనుక 24 క్రాఫ్ట్స్ ఎంత కష్టపడ్డారనేది ఆడియన్స్ కి అనవసరం. తన టికెట్ డబ్బుకు, సమయానికి న్యాయం చేశారా లేదా అనేది మాత్రమే చూసుకుంటాడు. ఉద్దేశపూర్వకంగా ఏదైనా సినిమాని చంపడం సోషల్ మీడియా జమానాలో అయ్యే పని కాదు. కానీ దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ మాత్రం ఈ వాస్తవాన్ని అంగీకరించేందుకు ఇష్టపడటం లేదు. సూర్యతో తీసిన రెట్రో మంచి చిత్రమని, థియేటర్లకు వెళ్ళినప్పుడు ఆడియన్స్ తనకు చెప్పారని మళ్ళీ అదే క్యాసెట్ వినిపిస్తున్నారు.రెట్రోని 40 నుంచి 50 నిమిషాల వరకు ఒక్కో ఎపిసోడ్ కి నిడివి పెట్టి వెబ్ సిరీస్ లా రిలీజ్ చేసే ఆలోచన ఉందని, కానీ నెట్ ఫ్లిక్స్ నుంచి అంత సానుకూల స్పందన రాలేదని చెప్పుకొచ్చారు. కొందరు ఉద్దేశపూర్వకంగా డబ్బులు ఖర్చు పెట్టి సినిమాలను నెగటివ్ చేస్తున్నారని, అలాంటి వాళ్లకు రెట్రో బలైపోయిందని అన్నారు. అసలు ఎవరి ప్రభావం లేని సామాన్య ప్రేక్షకులు, అభిమానులకు సైతం రెట్రో నచ్చలేదు. కలెక్షన్లలోనూ అది బయట పడింది. నిజంగా కథలో దమ్ముంటే ఎవరూ ఎవరిని ఆపలేరని చాలా సినిమాలు ఋజువు చేశాయి. కానీ కార్తీక్ సుబ్బరాజ్ ఇవన్నీ ఒప్పుకోవడానికి ససేమిరా అంటున్నారు. ఇప్పుడు చేసిన పొరపాట్లు ఏవో గుర్తిస్తే భవిష్యత్తు అవి రిపీట్ కాకుండా చూసుకోవచ్చు. అలా కాకుండా నేనో క్లాసిక్ తీశాను, కావాలని చంపేశారు అంటే ఎవరూ సానుభూతి చూపరు. కంగువ టైంలోనూ సూర్య భార్య జ్యోతిక ఇదే తరహాలో బాగున్న సినిమాని కిల్ చేశారని, ఎంత కష్టపడి తీశారో మీకు తెలుసా అంటూ

# బాహుబలిలో తమన్నాకి డూప్‌గా బిగ్ బాస్ భామ.. వద్దన్నా కూడా!

ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన క్రేజీ ప్రాజెక్ట్ బాహుబలి ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రభాస్, రానా, తమన్నా, అనుష్క, నాజర్ ప్రధాన పాత్రలలో ఈ చిత్రం రూపొందింది. ఈ చిత్రం తెలుగు సినిమా ఖ్యాతిని పెంచింది. అనేక రికార్డులు తిరగరాసింది. రెండు పార్ట్‌లుగా రూపొందిన ఈ చిత్రం హాలీవుడ్ ప్రముఖులని సైతం ఆశ్చర్యపరిచింది. అయితే ఈ చిత్రంలో తమన్నాకి డూప్‌గా బిగ్ బాస్ భామ భాను శ్రీ నటించిందట. ఈ విషయాన్ని తాజా ఇంటర్వ్యూలో తెలియజేసింది భాను. బాహుబలి సినిమాలో తమన్నా ఫ్రెండ్స్ లో ఒక క్యారెక్టర్ చేసిన భాను శ్రీ తమన్నా డూప్‌గా కూడా చేసినట్టు పేర్కొంది. నేను డ్యాన్సర్ గా చేస్తున్నప్పుడు తమన్నాకు డూప్ గా చేయమని ఆఫర్ ఇచ్చారు. అయితే అది బాహుబలి సినిమా అని నాకు తెలీదు. మొదట చేయను అని చెప్పాను. ఆ తర్వాత వాళ్ళు రెమ్యునరేషన్ బాగా పెంచడంతో ఓకే చెప్పాను. సెట్ కి వెళ్ళాక అది బాహుబలి సినిమా అని తెలిసింది. 17 రోజులు తమన్నాకు డూప్ గా నటించాను. ఆ తర్వాత నా యాటిట్యూడ్, యాక్టింగ్ చూసి తమన్నా ఫ్రెండ్ క్యారెక్టర్ కి తీసుకున్నారని పేర్కొంది భాను శ్రీ. ఈ అమ్మడు బిగ్ బాస్ తర్వాత ఢీ షోలో మెంటర్ గా చేసింది కానీ కొన్ని ఎపిసోడ్స్ తర్వాత మధ్యలోనే వెళ్ళిపోయింది.అందుకు గల కారణం కూడా తాజా ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. బిగ్ బాస్ తర్వాత ఢీ ఆఫర్ వస్తే బిగ్ బాస్ టీమ్ కి చెప్పే ఆ షో చేశాను. కానీ అయిదు ఎపిసోడ్స్ పూర్తి అయిన తర్వాత నాకు ఫోన్ చేసి మీరు ఆ షో చేయొద్దు అన్నారు. నేను మీకు చెప్పినప్పుడు ఒకే అన్నారు కదా, అందుకే చేస్తున్నాను అని చెప్పాను. అయితే మా రీజన్స్ మాకు ఉన్నాయి. అగ్రిమెంట్ లో మీరు వేరే ఛానల్ షోలు చేయొద్దు అని ఉంది కదా అన్నారు. దాంతో మధ్యలో వెళ్ళిపోయా. నేను డ్యాన్సర్ గా కెరీర్ మొదలుపెట్టి ఢీలో ఒక డ్యాన్స్ టీమ్ కి మెంబర్ అంటే చాలా సంతోషంగా ఫీల్ అయ్యాను. కాని మధ్యలోనే వెళ్లిపోవాల్సి రావడం చాలా బాధ కలిగించిందని భాను శ్రీ ఇంటర్వ్యూలో పేర్కొంది.




Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
RNI TITLE CODE:TELTEL/2024/89359 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com